# ఏపీకి వాయుగుండం ముప్పు..

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడుతోంది. మధ్యాహ్నానికి వాయుగుండంగా మారి.. ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తా తీరాల వైపు కదులుతూ రాగల 24 గంటల్లో మరింత బలపడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. మిగతా జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. అల్పపీడనం నేపథ్యంలో ప్రకాశం, వైఎస్ఆర్ కడప, పొట్టిశ్రీరాములు నెల్లూరు, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. పల్నాడు జిల్లాకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. దక్షిణ కోస్తా తీరం వెంబడి గంటకు 35-55 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. భారీ వర్షాల నేపథ్యంలో చెట్ల కింద, భారీ హోర్డింగ్స్ వద్ద ఉండరాదని సూచించింది.


# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 10 సంచిక :206 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: గురువారం 23-10-2025 | పేజీలు:4 వెల: 2.00


## హరీశ్‌రావును విమర్శిస్తే ఊరుకోం



హైదరాబాద్,అక్టోబర్22: హామీలు అమలు చేయడం చేతకాదు గానీ, ప్రతిపక్షాలపైనే విమర్శలు చేయడం చేతనేతదా అని మాజీ ఎమ్మెల్యే గ్యాదరి కిశోర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ నేత హరీశ్‌రావుకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సవాలు విసరడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. సొల్లు లక్ష్మణ్, దున్నపోతు అని అన్నా కూడా స్పందించని వ్యక్తి.. ఇవాళ హరీశ్‌రావుకు సవాలు విసరడం సిగ్గుచేటని విమర్శించారు. రాహుల్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన చామల కిరణ్‌కుమార్ రెడ్డి కూడా నీతులు చెబుతున్నారని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గ్యాదరి కిశోర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ కేబినెట్‌లో జరిగిన విషయాలపై మాత్రమే హరీశ్‌రావు మాట్లాడారని తెలిపారు. హరీశ్‌రావు కాలి గోటికి సరిపోని వాళ్లు కూడా సవాలు విసురుతున్నారని మండిపడ్డారు. అడ్లూరి లక్ష్మణ్, చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడారని అన్నారు. మంత్రి అడ్లూరిని పట్టుకుని మరో మంత్రి పొన్నం ప్రభాకర్ దున్నపోతు అన్నప్పటికీ స్పందించలేదని అన్నారు. పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలపై గుడికి వెళ్లి ప్రమాణం చేస్తావా అని సవాలు విసిరారు. గజినీ మహ్మద్‌లాగా ఐదుసార్లు పోటీ చేశాక అడ్లూరి లక్ష్మణ్ గెలిచి.. చివరకు మంత్రి అయ్యారని అన్నారు. నియోజకవర్గంలో అడ్లూరి లక్ష్మణ్‌ను సొల్లు లక్ష్మణ్ అని అంటారని.. నువ్వు చెప్పే సొల్లు మేం వినాలా అని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సోదరులకు గన్‌మెన్లను ఎందుకు ఇస్తారని ఆమె అడిగారని తెలిపారు. డెక్కన్ సిమెంట్ కమీషన్ల కోసమే గొడవంతా జరిగిందని.. దీనిపై సీఎం పిలిచి సెటిల్‌మెంట్ చేయలేదా అని నిలదీశారు. రోహిన్ రెడ్డి, కొండా సురేఖ ఓఎస్డీ సుమంత్ ఇద్దరూ కలిసి తుపాకీ పెట్టి బెదిరించారని కొండా సురేఖ కుమార్తె చెప్పారని.. ఇంతకు ఆ తుపాకీ ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. ఇంత చేస్తున్న మీది దండుపాళ్యం బ్యాచ్ కాకపోతే ఇంకేటని నిలదీశారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి జడ్పీటీసీగా పోటీ చేస్తే వంకాయ గుర్తుపై 100 ఓట్లు వచ్చాయని గ్యాదరి కిశోర్ కుమార్ తెలిపారు. చామల ఒక చీటర్ అని.. రాహుల్ సంతకాన్ని ఫోర్జరీ చేస్తే.. ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారని గుర్తుచేశారు. వీళ్లంతా ఓటీపీ ఎంపీ, ఎమ్మెల్యేలు అని.. ఒక్కసారి మాత్రమే గెలిచారని.. మళ్లీ గెలవరని పేర్కొన్నారు. ఇదంతా చూస్తుంటే ఆలీబాబా 40 మంది దొంగలు కాదు.. సీఎం .. ఆ నలుగురు దొంగల్లా అనిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇకపై హరీశ్‌రావు మీద మాట్లాడేటప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడండి అని హెచ్చరించారు. మీరు ఒక్కటంటే మేం వంద అంటామని అన్నారు.

## సృష్టి ఫెర్టిలిటీ కేసులో స్పీడ్ పెంచిన ఈడీ



హైదరాబాద్,అక్టోబర్22: రాష్ట్రంలో ఒక్కసారిగా సంచలనం రేకెత్తించిన సృష్టి ఫెర్టిలిటీ కేసుల్లో ఈడీ అధికారులు స్పీడ్ పెంచారు. ఇప్పటికే చంచల్‌గూడ మహిళా జైల్లో రిమాండ్‌లో ఉన్న నిందితులు డాక్టర్ నమ్రత, కల్యాణి, సంతోష్, నందినిని ఈడీ అధికారులు విచారిస్తున్నారు. అలాగేఈ కేసులో ప్రధాన నిందితుడు డాక్టర్ నమ్రత కుమారుడు జయంత్‌కృష్ణను సైతం ఈడీ అధికారులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంలో భారీ ఎత్తున మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ అధికారులు అనుమానిస్తున్నారు. గతంలో సృష్టి ఫెర్టిలిటీకి సంబంధించిన వ్యవహారంలో మొత్తం తొమ్మిది ప్రాంతాల్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. రాజస్థాన్‌కు చెందిన దంపతులు సికింద్రాబాద్ నార్త్ జోన్‌లోని గోపాలపురం పోలీసులను ఆశ్రయించి.. సృష్టి ఫెర్టిలిటీ ఆసుపత్రి వైద్యురాలి డాక్టర్ నమత్రపై ఫిర్యాదు చేశారు. ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులకు సృష్టి ఫెర్టిలిటీ ఆసుపత్రి చేస్తున్న మోసాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వచ్చాయి. వారి వద్ద నుంచి రూ. 20 నుంచి 40 లక్షల వరకు నగదును డాక్టర్ నమత్రా వసూలు చేసినట్లు గుర్తించారు. ఇక అబార్షన్ కోసం వచ్చే మహిళలకు నగదు ఆశ చూపి.. వారి వద్ద నుంచి సైతం పిల్లలను కొనుగోలు చేసినట్లు సమాచారం. మొత్తం 86 మంది పిల్లలను విక్రయించడం ద్వారా.. రూ. 50 కోట్ల నగదు డాక్టర్ నమత్రా సంపాదించినట్లు తెలుస్తుంది. ఈ మొత్తం నగదును హవాలా రూపంలో సేకరించింది. వీటితో భారీగా ఆస్తులు కొనుగోలు చేయడమే కాకుండా.. విదేశాలకు సైతం పెద్ద ఎత్తున హవాలా రూపంలో నగదు పంపినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. ఆ క్రమంలో పెద్ద మొత్తంలో నగదు చేతులు మారినట్లు వ్యవహారం బహిర్గమైంది. దీంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు రంగంలోకి దిగారు. ఈ సోదాల్లో భాగంగా హైదరాబాద్‌లో ఐదు చోట్ల, విజయవాడ, విశాఖపట్నంలో రెండు చోట్ల సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా పలు బ్యాంక్ అకౌంట్లతో పాటు సృష్టి రికార్డులను సైతం స్వాధీనం చేసుకున్నారు. పిల్లలు లేని జంటలను లక్ష్యంగా చేసుకుని డాక్టర్ నమత్రా వ్యవహారాలు నడిపినట్లు ఈడీ అధికారులు గుర్తించారు.

## జనంబాటలో కవిత " కట్టర్ తెలంగాణవాదం"

హైదరాబాద్,భారత రాష్ట్ర సమితి పూర్తిగా దారి తప్పిందని తాను తెలంగాణ వాదానికి వారసురాలినని కవిత నిరూపించాలని డిసైడ్ అయ్యారు. పార్టీ నుంచి సస్పెండ్ అయిన తర్వాత తన జాగృతిని పూర్తి స్థాయిలో యాక్టివేట్ చేసుకున్నారు. ఊరూరా కార్యకర్తల్ని ఏర్పాటు చేసుకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఆదరణ దొరకని చోటా, మోటా నేతలంతా కవిత వద్దకు వస్తున్నారు. తమకు అవకాశాలు కల్పించాలని కోరుతున్నారు. కవిత అందర్నీ ఆదరిస్తున్నారు. అదే సమయంలో ఆమె పార్టీకి ఆత్మ చాలా ముఖ్యమని..ఆ ఆత్మ తెలంగాణనే అని .. దాన్ని ఓన్ చేసుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు.

తెలంగాణ ఉద్యమకారులతో నిరంతర చర్చలు

తెలంగాణ ఉద్యమం సమయంలో కవిత కీలకంగా వ్యవహరించారు. జాగృతి వ్యవహారాలతోపాటు ఉద్యమంలోనూ కీలక పాత్ర పోషించారు. అందుకే ఉద్యమకారులతో మంచి పరిచయాలు ఉన్నాయి. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ వర్గాల ఉద్యమకారులు .. పెద్దగా బయట కనిపించడం లేదు. వారికేమీ గుర్తింపు రాలేదు. అందుకే కవిత అలాంటి వారిని ఇప్పుడు తన పార్టీ తరపున గుర్తించి.. వారిని గౌరవిస్తున్నారు. గుర్తింపు లేని మేధావులుగా పేరు పడిన వారందరితో చర్చలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ మేధావులతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ కేంద్రంగా పార్టీ పాలసీని సిద్ధం చేసుకుంటున్నారు.

జనంబాటలో తెలంగాణ సెంటిమెంట్ ప్రకటనలు

కవిత ఈనెల 25న నుంచి జాగృతి జనంబాట కార్యక్రమం నిర్వహించబోతున్నారు. ఈ ప్రచారంలో తెలంగాణ కోసం ఎలాంటి అంశాలను లేవనెత్తాలన్న అంశంపై మేధావులను కలిసి వారి సలహాలు, సూచనలు తీసుకున్నారు. తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, క్షేత్రస్థాయి సమస్యలు, ఇతర సమస్యల పై చర్చిస్తున్నారు. తెలంగాణ వాదం అంటే.. తెలంగాణ ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించడం. పొరుగు రాష్ట్రాల దోపిడీని వ్యతిరేకించడం అని కవిత.. బీఆర్ఎస్ ఆ ప్రకారం చూస్తే.. కర్ణాటక,



ఏపీపై కవిత విరుచుకుపడే అవకాశాలు ఉన్నాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ తరహా దూకుడును ఆమె చూపించాలని అనుకుంటున్నారు.

పదే పదే ఆ ఆయుధం ఉపయోగపడుతుందా?

ప్రజల్లో ఉన్న ప్రత్యేక రాష్ట్ర భావనను కేసీఆర్ పక్కాగా అందిపుచ్చుకునితెలంగాణ వాదంతో అనుకున్న విజయాలు సాధించారు. కానీ ఇప్పుడు ఆ సెంటిమెంట్లు ఉన్నాయా లేదా అన్నదే రాజకీయవర్గాలకు సందేహం. సొంత రాష్ట్రంలో ఉన్న ప్రజలను.. తెలంగాణ వాదం పేరుతో రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తే వర్కవుట్ కాదని కొంత మంది అంటున్నారు. రాజకీయాల్లో ఏ ఆయుధం అయినా ఒక్కసారే పని చేస్తుందని.. పదే పదే వర్కవుట్ కాదని అంటున్నారు. అందుకే బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో ఎంత ప్రయత్నించినా వర్కవుట్లు కాలేదని అంటున్నారు. ఇటీవల మళ్లీ బీఆర్ఎస్ కూడా తెలంగాణ వాదమే గట్టిగా వినిపిస్తోంది.కానీ అనుకున్నంతగా సక్సెస్ కావడం లేదు. కవిత .. నిజంగా తెలంగాణ వాదంతోనే జాగృతి రాజకీయం చేస్తే.. అది ఫెయిల్డ్ పాలసీ అవుతుదని బీఆర్ఎస్ ముఖ్య నేతలు కూడా లైట్ తీసుకుంటున్నారు.

## బీఆర్ఎస్‌తోనే హైదరాబాద్‌కు ప్రపంచ ఖ్యాతి



కొల్లాపూర్ : బీఆర్ఎస్ తోనే హైదరాబాద్‌కు ప్రపంచ ఖ్యాతి లభించిందని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. బుధవారం బోరబండ, మధురానగర్ ఇంద్ర నగర్ కాలనీలలో ఆయన స్థానిక బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పర్యటించారు. ఆయా కాలనీలలోని ముఖ్యమైన వారిని మాజీ ఎమ్మెల్యే కలిసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే బోరబండ ఇంద్రానగర్ మధురానగర్ కాలనీలకు చెందిన బి ఆర్ ఎస్ స్థానిక నాయకులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి నాయకులకు ఉప ఎన్నికలపై దిశనిర్దేశం చేశారు. గులాబీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సమైక్య పాలనలో అన్ని రంగాలలో నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ రాష్ట్రాన్ని అన్నపూర్ణ రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ విశ్వ నగరంగా మారిందన్నారు. కానీ దురదృష్టవశాత్తు తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో హైదరాబాద్ మహానగరంలో విధ్వంసం సృష్టించిందని ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రా మూలంగా మధ్య తరగతి ప్రజలు భారీగా నష్టపోయారన్నారు. సీటీ బస్సుల చార్జీలను భారీ మొత్తంలో పెంచి రోజువారి ప్రయాణాలు కొనసాగించే మధ్యతరగతి వర్గాల నడ్డి విరిచారని మండిపడ్డారు. కాంగ్రెసు అరాచక పాలన అంతం కావాలంటే జూబ్లీహిల్స్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## మంత్రిగారు గురుకుల పాఠశాల గుర్తుందా..?

మునిపల్లి, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహపై సంగారెడ్డి జిల్లా మునిపల్లి వాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మంత్రిగారికి మా లింగంపల్లి గురుకుల పాఠశాల గుర్తుందా? గుర్తు చేయాలా అంటూ మండిపడుతున్నారు. వసతీగృహం కూలిపోయి 43 రోజులు అవుతున్నా.. సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లింగంపల్లి గురుకుల పాఠశాల, కాలేజీలో దాదాపు 645 మంది విద్యార్థులు చదువుతున్నారు. అయితే ఈ భవనంలోని ఏడో తరగతి వసతీగృహం సెప్టెంబర్ 9న కూలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న మంత్రి దామోదర రాజనర్సింహ ఉరుకుల పరుగుల మీద వచ్చి హడావుడి చేశారు. నూతన భవన నిర్మాణ పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు కూడా ఇచ్చారు. దీంతో వసతీగృహం డైనింగ్ హాల్‌ను పూర్తిగా కూల్చేశారు. ఇదంతా జరిగి 43 రోజులు గడిచినప్పటికీ పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. తాత్కాలిక వసతీగృహం ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించినప్పటికీ సంబంధిత అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకే గదిలో చదువుకోవడం, అదే గదిలో నిద్రపోవాల్సి రావడంతో అవస్థలు పడుతున్నారు.

నిధులు మంజూరు అబద్ధమేనా..?

గురుకుల గురుకుల పాఠశాల కూలిపోయి 43 రోజులు గడుస్తున్న నేటికీ పనులు ప్రారంభం కాకపోవడంపై లింగంపల్లి గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ తీరుపై దుమ్మెత్తి పోస్తున్నారు. హాస్టల్ కూలిపోయిన రోజు హడావిడి చేసిన అధికారులు లింగంపల్లి గురుకుల పాఠశాల నూతన భవన నిర్మాణం తాత్కాలిక వసతిగృహం నిర్మాణం చేయడంలో నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారో అర్థం కావడం లేదనే విమర్శిస్తున్నారు.



లింగంపల్లి గురుకుల పాఠశాల విద్యార్థులకు తాత్కాలికమైన వసతి గృహం నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం రూ. 7కోట్లు విడుదల చేసింది అని గొప్పలు చెప్పుకుంటున్న అధికారులపై విద్యార్థులు తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిధులు మంజూరు అయినప్పుడు పనులు పూర్తి చేయడం లేదు ఎందుకని అధికారులను నిలదీస్తున్నారు. జిల్లా కలెక్టర్ నిర్లక్ష్యంతోనే లింగంపల్లి గురుకుల పాఠశాలలో విద్యార్థులు అవస్థలు పడుతున్నట్లు వారు ఆరోపిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య స్పందించి లింగంపల్లి గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని మంత్రి కూడా పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కూలిపోయిన గురుకుల వసతి గృహాన్ని పూర్తిగా కూల్చివేసి నూతన బిల్డింగ్ నిర్మాణం పనులు చేపట్టాలంటూ ఆదేశాలు జారీ చేసిన మంత్రి నేడు మంత్రి జాడనే లేదు ఎందుకని ప్రశ్నిస్తున్నారు. అసలు మా గురుకుల పాఠశాల గుర్తుందా అని నిలదీస్తున్నారు.

## బీజేపీ మాధవీలతకు జూబ్లీహిల్స్ లో ఎదురీత



హైదరాబాద్,జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచారం రసవత్తరంగా మారుతున్న నేపథ్యంలో బీజేపీ ఫైర్‌బ్రాండ్ నాయకురాలు మాధవీ లత నిర్వహించిన ఇంటింటి ప్రచారం పార్టీకి ఊహించని షాక్ ఇచ్చింది. పార్టీ అభ్యర్థి లంకలపల్లి దీపక్ రెడ్డికి మద్దతు కూడగట్టేందుకు మాధవీలత తీవ్రంగా శ్రమిస్తుండగా, ఓటర్లు ఆమెను చుట్టుముట్టి పదేపదే ప్రశ్నల వర్షం కురిపించడంతో ఆమె తికమకపడ్డారు.

'మాకు ఏం చేశారు?' అంటూ ప్రశ్నల వాన:

ప్రచారంలో భాగంగా మహిళలు, వృద్ధులు, యువతను కలుస్తూ పాంప్లెట్‌లు పంచుతున్న మాధవీలతను స్థానిక ఓటర్లు నేరుగా నిలదీశారు. "మాకు మీరు ఏం చేశారు?" అని ప్రశ్నించగా, ఆమె కేంద్ర ప్రభుత్వం అందించిన నిధులు, పెట్టుబడుల గురించి వివరించారు. అయితే, ప్రజలు వెంటనే స్పందిస్తూ" అవి కేసీఆర్, రేవంత్ రెడ్డి తెచ్చారే, మీరు ఏం చేశారు?" అంటూ బీజేపీని ఉద్దేశించి గుచ్చి మరీ అడిగారు. ఈ అనూహ్య స్పందనతో మాధవీలత కొంత ఇబ్బందికి గురయ్యారు.

కారు గుర్తు గందరగోళం

గత ఎన్నికల ప్రస్తావన తెచ్చిన కొంతమంది మహిళలు "గత ఎన్నికల్లో మీకు మేమే ఓటేశాం.. అయినా ఓడిపోయారు కదా!" అని చెప్పడంతో మాధవీలత ఆశ్చర్యంతో "ఏ గుర్తుకి ఓటేశారో?" అని ప్రశ్నించారు. అందుకు వారు "కారు గుర్తుకే!" అని సమాధానం ఇవ్వడంతో గందరగోళం ఏర్పడింది. "మా గుర్తు అది కాదు" అని ఆమె వివరించినా వృద్ధులు "మాకు తెలిసింది కారు గుర్తే" అని చెప్పడంతో మాధవీలత వారిని సముదాయించలేకపోయారు. బీజేపీకి, బీఆర్ఎస్‌కు మధ్య 'కారు' గుర్తుపై ఉన్న ఈ అయోమయం స్థానికంగా ఇంకా కొనసాగుతోందని ఈ సంఘటన స్పష్టం చేసింది.

'మోడీ డబ్బులు ఎక్కడ?' అంటూ యువత నిలదీత

అదే సమయంలో ప్రచారంలో పాల్గొన్న యువత కూడా మాధవీలతను నిలదీశారు. "మోడీ గారు వచ్చాక మా అకౌంట్లలో డబ్బులు వేస్తామని చెప్పారు, ఆ డబ్బులు ఎక్కడ?" అని ప్రశ్నించారు. వివిధ పథకాల కింద నిధులు వస్తున్నాయని ఆమె సమాధానం ఇచ్చినా "మాకు రావడం లేదు" అని యువత చెప్పడంతో మాధవీలత అక్కడి నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై విమర్శలు చేస్తుండగా "మీరు వస్తే ఏం చేస్తారు?" అని స్థానికులు ప్రశ్నించారు. దీనికి ఆమె "త్వరలో చెబుతాం" అని చెప్పి తటపటాయించడంపై కొందరు అసహనం వ్యక్తం చేశారు.

పార్టీ కార్యాలయంలో చర్చ

ప్రజల నుంచి ఎదురైన ప్రశ్నలకు సంతృప్తికరమైన సమాధానం ఇవ్వలేకపోయిన మాధవీలత, ప్రచారం ముగించుకుని తిరిగి పార్టీ కార్యాలయానికి వెళ్లి నేతలతో చర్చించారు. "ప్రజల ప్రశ్నలకు ఏం సమాధానం ఇవ్వాలో చెప్పండి" అని ఆమె పార్టీ నాయకత్వాన్ని అడిగినట్లు సమాచారం. మొత్తంగా చూస్తే జూబ్లీహిల్స్ ఓటర్లు బీజేపీపై కొంత అసంతృప్తితో ఉన్నట్లు ముఖ్యంగా స్థానిక అభివృద్ధిపై బీజేపీ నుంచి స్పష్టమైన హామీలు కోరుతున్నట్లు తెలుస్తోంది. ఈ అనూహ్య అసంతృప్తిని రాబోయే రోజుల్లో బీజేపీ నాయకత్వం ఎలా అధిగమిస్తుందో, ఉప ఎన్నికల రాజకీయ సన్నివేశం ఎంత ఉత్కంఠ భరితంగా మారుతుందో చూడాలి.

## గోండు బెబ్బులి కుమ్రం : కేటీఆర్



హైదరాబాద్,అక్టోబర్22 ఆదివాసీ యోధుడు.. తిరుగుబాటు వీరుడు.. గోండు బెబ్బులి కుమ్రం (కొమురం) భీమ్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘన నివాళులర్పించారు. బీఆర్ఎస్ హయాంలో, కేసీఆర్ నేతృత్వంలో కుమ్రం భీమ్ ఇచ్చిన జల్, జంగల్, జమీన్ నినాదమే స్ఫూర్తిగా పాలన అందించామని గుర్తుచేశారు. వారి ఆశయాల సాధన దిశగా పయనించామని తెలిపారు. ఎస్టీ గురుకులాలు, కాలేజీల సంఖ్య పెంచడం, అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ అందించడం, సీఎంఎస్టీఈఐ స్కీం ద్వారా గిరిజన బిడ్డలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం.. కుమ్రం భీమ్ స్ఫూర్తిగా ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ హయాంలో ఆసిఫాబాద్ జిల్లాకు కుమ్రం భీమ్ పేరు పెట్టుకున్నందుకు, జోడేఘాట్‌లో సుందరమైన స్మృతి వనాన్ని ఏర్పాటు చేసినందుకు, హైదరాబాద్ మహానగరంలో కుమ్రం భీమ్ పేరిట ఆదివాసీ భవనాన్ని నిర్మించినందుకు గర్విస్తున్నామన్నారు.


## సంపాదకీయం

**గురువారం 23-10-2025**

# గూగుల్ లాంటి సంస్థలను స్వాగతించాల్సిందే !

హైదరాబాద్ అభివృద్ధి, సైబరాబాద్ సృష్టి ఈ రెండు ఇవాళ తెలంగాణ గతినే మార్చాయి. ఐటి అభివృద్ధితో హైదరాబాద్ ముఖచిత్రమే మారిపోయింది. రియల్ రంగంలో కొత్త పోకడలు వచ్చాయి. ఉమ్మడి ఎపిలో చంద్రబాబు పాలన ఎలా ఉన్నా, ఆయన ఏం చేసాడనే విమర్శలకు పోకుండా పరిశీలిస్తే... ఐటిని విస్తరించ డం కోసం తీసుకున్న నిర్ణయాలు ఇవాళ హైదరాబాద్‌ను అగ్రభాగాన నిలబెట్టాయి. హైటెక్ సిటీ రాకతో సైబరాబాద్ అనూహ్యంగా విస్తరించడం, అనేక దిగ్గజ కంపెనీలు హైదరాబాద్‌లో ఏర్పాటు కావడంతో లక్షల్లో ఉద్యోగాలు వచ్చాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా మరికొన్ని లక్షల మంది హైదరాబాద్‌లో ఉపాధి పొందుతున్నారు. ఇక్కడి 70శాతం ఆదాయంతోనే తెలంగాణ మనగులుగుతందనడంలో సందేహం లేదు. రియల్ ఎస్టేట్ అనూహ్యంగా విస్తరించింది. ఇది కాదనలేని సత్యం. ఇప్పుడు అమరావతి నిర్మాణం, విశాఖను ఐటి హబ్‌గా తీర్చిదిద్దేందుకు చంద్రబాబు చేస్తున్న కృషిని అభినందించాల్సిందే. ఎందుకంటే విడివడ్డ తెలుగు రాష్ట్రం అభివృద్ధి చెందడం తెలుగువారికి గర్వకారణంగా చూడాలి. అమరావతి, విశాఖలు అభివృద్ధి చెందితే అక్కడి స్థానికులకు కూడా లక్షల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. దీనిని రాజకీయాలకు అతీతంగా అందరం స్వాగతించాల్సిందే. వైకాపా ఐదేళ్ల పాలనలో అమరావతినే కాదు, రాజధానిని తుంగలో తొక్కింది. మూడు రాజధానులంటూ అసలు రాజధాని లేకుండా చేశారు. ఇవాళ అదే వైకాప అమరావతిని, గూగుల్ రాకను వ్యతిరేకిస్తోంది. విశాఖలో అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ రావడం ఎంతో పురోగమిస్తుందని, గూగుల్ సిఇవో సుందర్ పిచాయ్ స్వయంగా చెప్పారు. గూగుల్ సంస్థ డేటా సెంటర్ల ఏర్పాటుకు అమెరికాలోనూ భారత్‌లోనూ భారీగా పెట్టుబడులు పెడుతోంది. రాష్ట్రానికి పెట్టుబడు లు వస్తే చంద్రబాబుకు లేదా ఐటీ మంత్రి లోకేశ్‌కు వ్యక్తిగతంగా లాభం ఏమీ ఉంటుందా లేదా అన్నది ముఖ్యం కాదు. ఎందుకంటే పెట్టుబడుల ఫలితాలను ప్రజలు అనుభవిస్తారు. హైదరాబాద్ ఐటిరంగ విస్తరణెళి ఇందుకు నిదర్శనం. గూగుల్ సంస్థ రాకను మెచ్చుకోవాల్సిన వైకాపా నేతలు అదేపనిగా విమర్శలు చేయడం విడ్డూరంగా ఉంది. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో గూగుల్ గేమ్‌చేంజర్ అనే చెప్పవచ్చు. హైదరాబాద్ తో పోటీపడేలా విశాఖకు అవకాశాలు ఉన్నాయి. సంక్షేమం పేరిట ప్రభుత్వం అదేపనిగా ఉచిత పథకాలు ప్రవేశ పెట్టడం సరికాదు. ఇలాంటి సంస్థలను ప్రోత్సహించాలి. ఇలా వచ్చేవారికి తోడ్పాటును అందించాలి. చంద్రబాబుపై నమ్మకంతో ఆంధ్రపద్రేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి మొదలైంది. గూగుల్ నిర్ణయం తర్వాత మరిన్న సంస్థలు రావచ్చు. ఇప్పటికే టిసిఎస్ కూడా తన క్యాంపస్ ప్రారంభించడానికి అంగీకరించింది. ఇదే ఒరవడి కొనసాగితే పెట్టుబడుల వెల్లువపెరుగుతుంది. అయితే జగన్ బృందం గూగుల్ సహా అనేక కంపెనీల రాకపై విమర్శలు చేస్తున్నది. పెట్టుబడులు రావడం, అభివృద్ధి జరగడం అన్నది ఎవరైనా స్వాగతించాల్సిందే. జగన్ అధికారంలో ఉండగా ఇలాంటి సంస్థల రాక అన్నది చూడలేదు. అవినీతిని వ్యవస్థీకృతం చేసిన జగన్, కల్తీ మద్యం, ఊరూపేరు లేని బ్రాండ్లతో విచ్చలవిడి నకిలీ వ్యాపారం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులతోనే రాష్ట్రవ్యాప్తంగా కల్తీ మద్యం వ్యాపారం జరుగు తోందని అదే పనిగా ప్రచారం చేస్తున్నారు. నిజానికి కల్తీ మద్యం అమ్మకాలకు మాఫియా కారణం. దానివెనక రాజకీయ నేతలే ఉంటారు. ఇప్పుడు ఎపిలో పట్టుబడ్డ కల్తీకి రాజకీయ నేతలే అండగా ఉన్నారు. అందుకే కల్తీ సారా, కల్తీ మద్యం తాగి అడపాదడపా అనేకులు మరణిస్తూనే ఉంటారు. ఇప్పుడు కల్తీ మద్యం గురించి గగ్గోలు పెడుతున్న జగన్, ఆయన అనుచరులు గతంలో వారి పాలనలో కల్తీ మద్యం సరఫరా అన్నది ప్రభుత్వ పరంగానే చేశారు. జంగారెడ్డిగూడెంతో పాటు మరికొన్ని ప్రాంతాలలో ఆ మద్యం తాగి పలువురు మరణించిన విషయం గుర్తించాలి. ములకలచెరువులో కల్తీ వ్యవహారం బయటకు రాగానే బాధ్యులందరినీ ప్రభుత్వం అరెస్టు చేసింది. వైసీపీకి చెందిన మాజీ మంత్రి జోగి రమేశ్ ప్రోద్బలంతోనే కల్తీ మద్యం తయారు చేశానని ప్రధాన నిందితుడు జనార్దనరావు చెప్పారు. ఇందులో నిజానిజాలు బయటికి వచ్చేలా కఠినంగా వ్యవహరించాలి. మద్యం కుంభకోణ ంలో సిట్ దర్యాప్తు నుంచి ప్రజల దృష్టిని మళ్లించడం కూడా వారి లక్ష్యం కావచ్చు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపడంతో పాటు విపక్ష పార్టీగా వైకాపా అభివృద్ధిని కూడా స్వాగతించాలి. కానీ గూగుల్ లాంటి సంస్తల రాకను తప్పుపట్టడంమో, విమర్శించడమో సరికాదు. విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాగుపడాలంటే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగాలి. అనేక సంస్థలు రావాలి. గూగుల్ రావాలి, టిసిఎస్ ఇతర సంస్థలు రావాలి. ఎపిలో పెట్లుబ డులు లక్ష్యంగా చేపట్టిన సిఐఐ సదస్సును విజయవంతం చేయాలి. అనేక సంస్థలు వచ్చి తమ కార్యలాపాలు సాగించేలా ప్రోత్సహించాలి. అందుకు అందరూ అభినందించాలి.అప్పుడే ఇక్కడ పెట్టుబడులు పెట్టేవారికి భరోసా కలుగుతు ంది. అంతేకానీ వారిలో అపనమ్మకం కలిగేలా ఎవరు విమర్శలు చేసినా క్షంతవ్యం కాదు. అమెరికాలో తెలుగువారికి ఎసరు పెడుతున్న ట్రంప్ చర్యలతో ఇప్పుడక్కడ అనిశ్చితి నెలకొంది. మనవారికి ఇక్కడే ఉద్యోగాలు రావాలంటే గూగుల్ తదితర సంస్థలు రావాలి. అవి పోటీపడి తెలుగు రాష్ట్రాల్లో పెట్టుబడు లు పెడితే మనం అమెరికా తదితరదేశాలకు వెళ్లాల్సిన ఆగత్యం ఉండదు.


# మందే ముందు.. అదే పసందు!



'ఎప్పటికెయ్యది ప్రస్తుతమప్పటికా మాటలాడి అన్యుల మనము నొప్పింపక తానొవ్వక తప్పించుకు తిరుగువాడు ధన్యుడు' అన్నాడు సుమతీ శతకకారుడు ఎప్పుడో. ఈ మాటను ప్రస్తుత మన రాజకీయ నాయకులు తమకు అనుకూలంగా అన్వయించుకుంటూ ఉంటారు. అటువంటి రాజకీయ నాయకులలో అందెవేసిన చెయ్యి ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుది. రాజకీయాల్లో బాగా రాటుదేలిన వ్యక్తి ఆయన. ఒకటా రెండా.. దాదాపు 50 సంవత్సరాలుగా రాజకీయాల్లోనే మునిగి తేలుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట, అధికారం నుండి దిగిపోయాక ఇంకో మాట మాట్లాడితే తప్పులేదని సుమతీ శతకకారుడే చెప్పాడు కదా అనుకుంటారేమో ఆయన. చరిత్ర రీలు వెనక్కు తిప్పితే చంద్రబాబునాయుడు రాజకీయాల్లో 'ఎప్పటికామాటలాడి' అన్నవిధంగా అనేక సందర్భాల్లో, అనేక విషయాల్లో ప్లేటు ఫిరాయించి చెప్పిందొకటి చేసింది ఒకటి అన్నవిధంగా వ్యవహరించిన విషయం జగద్విదితం.మిగతా విషయాలు ఎలా ఉన్నా మద్యం విషయంలో ఆయన తీసుకున్న యూటర్న్ గురించి మాట్లాడుకోవాలి. ఎందుకంటే ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో మద్యం ఒక పెద్ద చర్చనీయాంశంగా తయారైంది. 201419 కాలంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మద్యం విధానానికి సంబంధించి అక్రమాలు జరిగాయంటూ ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన కేసులో ఆయన బెయిల్ పై ఉన్నారు. 2024లో మళ్ళీ అధికారంలోకి రాగానే వైయస్సార్ కాంగ్రెస్ కు సంబంధించిన నాయకులను, ఆ పార్టీ ప్రభుత్వ హయాంలో పనిచేసిన కొందరు అధికారులను మద్యానికి సంబంధించిన కుంభకోణం జరిగిందనే ఒక కేసు పెట్టి జైలుకు పంపించారు.ఈ రభస ఇలా జరుగుతున్న సమయంలోనే ఆంధ్రప్రదేశ్ లో పెద్దయెత్తున కల్తీ మద్యం చలామణిలో ఉన్న విషయాలు బయటపడుతున్నాయి. ఇది కేవలం అక్కసుతో ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణలు కాదు. ఎక్సైజ్ పోలీసులే స్వయానా కేసులు పెడుతున్నారు. ఇలా కల్తీ మద్యం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చెలరేగిపోతున్నదని, ప్రజారోగ్యం ఆందోళనలో పడిందని, కొందరు మరణించారని తాము సేకరించిన సమాచారంతో కొన్ని మీడియా సంస్థలు వార్తలు రాస్తే అందులో ఒక మీడియా సంస్థ సంపాదకుడిమీద, ఒకరిద్దరు విలేకరుల మీద ఆధారాలు చూపండని కేసులు పెడుతున్నారు. అందుకే ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో చర్చ అంతా మద్యం చుట్టూ తిరుగుతున్నది. కాబట్టే చంద్రబాబు నాయుడు ఇతర అంశాల్లో కూడా తాను చెప్పిన దానికి భిన్నంగా వ్యవహరించిన సందర్భాలు అనేకం ఉన్నప్పటికీ ప్రస్తుతం మద్యం గురించి మాత్రమే మాట్లాడుకోవాలి. మద్యాన్ని నిషేధించాలని చాలాకాలంగా అనేక ఉద్యమాలు జరుగుతున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మొట్టమొదట మద్యాన్ని నిషేధించింది, తమకు పట్టుగల ప్రాంతాల్లో పకడ్బందీగా అమలు చేసింది అప్పటి పీపుల్స్ వార్ పార్టీ.1994 కు ముందు కోట్ల విజయభాస్కర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఒక్క చుక్క మద్యం కూడా అమ్మకుండా పీపుల్స్ వార్ కట్టడి చేస్తే, అప్పటి కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యుడు జువ్వాడి చొక్కారావు దానికి మద్దతు పలికారు. ఆయన గాంధేయవాది. జీవితాంతం మద్యపానాన్ని వ్యతిరేకించినవారు. అయితే చిత్రంగా విజయభాస్కర రెడ్డి ప్రభుత్వం నక్సలైట్ల మద్య నిషేధ కార్యక్రమాన్ని తూట్లు పొడిచేందుకు ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని పోలీస్ స్టేషన్లో పోలీసుల పహారాలో మద్యం అమ్మకాలు సాగించింది. మద్యంనుండి లభించే ఆదాయం అటువంటిది మరి. అప్పుడే ప్రతిపక్షంలో ఉన్న ఎన్టీ రామారావు మద్యనిషేధాన్ని తన ఎన్నికల ప్రచారాస్త్రంగా వాడుకొని, గెలిచిన వెంటనే మాట నిలుపుకొని సంపూర్ణ మద్య నిషేధం విధించారు. ఆరోగ్యరీత్యా వైద్యులు నిర్ణయిస్తే కొద్ది మోతాదులో మద్యం సేవించేందుకు పర్మిట్లను అనుమతించారు. కొన్ని మాసాలకే ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడు మద్య నిషేధంపట్ల తాను మరింత కఠినంగా ఉంటానని చెప్పుకునేందుకు ఆ హెల్త్ పర్మిట్లను కూడా రద్దు చేశారు. అంతేకాదు, హైదరాబాద్ పాతబస్తీలోని కులీ కుతుబ్ షా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) ఆధ్వర్యంలో నడుస్తున్న ఒక విశాలమైన పార్కులో అప్పటి మద్య నిషేధ శాఖ స్వాధీనపరుచుకున్న అక్రమ మద్యాన్ని తానే రోడ్డు రోలర్ నడిపిస్తూ వాటిని ధ్వంసం చేసి, పత్రికల్లో ఫోటోలు వేయించుకున్నారు. అప్పుడది అవసరం, అందుకే అది చేశారు.కొద్ది నెలల్లోనే మద్య నిషేధాన్ని సంపూర్ణంగా ఎత్తేశారు. రాష్ట్ర విభజన అనంతరం 2014లో ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన వెంటనే ఆయన చేసిన తొలి సంతకాలలో బెల్ట్ షాపుల ఎత్తివేత కూడా ప్రధానమైనది. బెల్ట్ షాపులు అధికారికంగా ఏర్పాటు చేసేవి కాదు. వాటిని ఎత్తివేస్తామని ఒక ముఖ్యమంత్రి అధికారికంగా సంతకం చేయడమేమిటి? అది ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ బాధ్యత కదా అని ముక్కున వేలేసుకున్నవాళ్ళు కూడా ఉన్నారు. ఎక్సైజ్ శాఖ బాధ్యత అక్రమ మద్యం ఉత్పత్తిని నిరోధించడం, కల్తీ మద్యం పంపిణీ ఆపడం, అనధికారికంగా ఏర్పాటయే మద్యం దుకాణాలను అంటే బెల్ట్ షాపులను నిర్మూలించడం. అది అధికారులు సహజంగా చేసుకోవాల్సిన పని. సంతకం అయితే చేసారు కానీ, ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న ఆ ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బెల్ట్ షాపులు ఏ రీతిలో విచ్చలవిడిగా పెరుగుతూపోయాయో ఆంధ్రప్రదేశ్ లో ఏ గ్రామానికి వెళ్లి ప్రజలు అడిగినా చెబుతారు. 2019లో ఆయన ఓడిపోయి వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తాను పాదయాత్ర సందర్భంగా కానీ, ఇతరత్రా కానీ చెప్పిన సంపూర్ణ మద్య నిషేధానికి బాటలు వేస్తూ మద్యం విధానాల్లో పలు మార్పులు తీసుకొచ్చారు. మద్యం విక్రయాలు ప్రైవేట్ వారి చేతుల్లో లేకుండా చేశారు.దుకాణాల సంఖ్య బాగా తగ్గించి ప్రభుత్వ ఉద్యోగుల ద్వారానే, ప్రభుత్వం ఆధ్వర్యంలోనే అమ్మకాలు సాగించారు. ప్రభుత్వ కార్యాలయాల పనివేళల మాదిరిగానే అవి ఉదయం తెరిస్తే సాయంత్రం మూసివేసేవారు. అదేవిధంగా, మద్యం ధరలు విపరీతంగా పెంచేశారు. అంతకుముందు చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో అనుమతి ఇచ్చిన బ్రాండ్లనే ఈ ప్రభుత్వ మద్యం దుకాణాల్లో అమ్మినా ధరలు మాత్రం బాగా పెంచారు. రాష్ట్రంలో ఎక్కడా ఒక్క బెల్టుషాపు కూడా లేకుండా కఠినమైన చర్యలు తీసుకున్నారు. దీనివల్ల నిజానికి ప్రభుత్వ ఆదాయం చాలా తగ్గుతుంది. అయినప్పటికీ ప్రచార సమయంలోగానీ, అంతకు ముందుగానీ తాను చెప్పినట్టు సామాన్య ప్రజలకు మద్యం అందుబాటులో లేకుండా చేసినట్లయితే వారిని తాగుడుకు బానిసలు కాకుండా కాపాడటానికి ప్రయత్నించవచ్చునని ఆయన ప్రభుత్వం సంపూర్ణంగా నమ్మింది. అధికారంలోకి రాకముందు జగన్మోహన్ రెడ్డి తరచూ చెప్తుండిన మాట మద్యం బాటిల్ ముట్టుకుంటే షాక్ కొట్టే విధంగా ధరలుంటాయని. ఆచరణలోనూ ఆయన అదే చేసి చూపించారు. కేరళ వంటి మరికొన్ని రాష్ట్రాల్లో ఇప్పటికీ మద్యం అమ్మకాలు ప్రభుత్వ ఆధ్వర్యంలోనే జరుగుతాయి.వీటితోపాటు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మద్యం దుకాణాల్లో ప్రతి మద్యం బాటిల్ ను విక్రయించే ముందు వినియోగదారుడి ఎదుటే క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి చూపించే పద్ధతిని కూడా ప్రవేశపెట్టింది. ఎందుకంటే ప్రభుత్వం అమ్మే మద్యంలో కల్తీ లేదా అక్రమ మద్యం వస్తే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందనే

# సైబరాసురుల స్వైర విహారం..

హైదరాబాద్,సైబర్ నేరాలు విచ్చలవిడిగా సాగుతుండడం, లక్షలు, కోట్ల రూపాయలు దోపిడీ కావడం ప్రభుత్వానికి, కేంద్ర దర్యాప్తు సంస్థలకు తీరని సమస్యగా పరిణమిస్తోంది. అనేక రూపాల్లో ఇవి చాపకిందనీరులా సాగుతున్నాయి. అంతా జరిగిపోయాకనే బాధితులకు వీటి మోసం బయటపడుతోంది. ఈ పరిణామాలకు కొందరు బాధితులు ఆర్థికంగా, మానసికంగా కృశించి వ్యాధిగ్రస్థులు కావడమేకాక, కొందరు ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటనలు జరిగాయి. ఇటీవల కొన్ని నెలలుగా 'డిజిటల్ అరెస్ట్' పేరుతో సైబర్ నేరాలు బాధితులను భయకంపితులు చేస్తున్నాయి. ఇడి, సిబిఐ, ఆర్‌బిఐ సంస్థల పేర్లనే కాదు చివరికి సుప్రీం కోర్టు పేరు చెప్పి కూడా నకిలీ అరెస్టు వారెంట్లు బాధితులకు పంపుతున్నారు. ఈ సమస్యపై సుప్రీం కోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. సుమోటోగా తీసుకున్న ఓ డిజిటల్ అరెస్టు కేసు విచారణ సందర్భంగా కేంద్రం, సిబిఐలకు తమ స్పందన తెలపాలని ఆదేశించింది. హర్యానా లోని అంబాలాకు చెందిన 73 ఏళ్ల ఓ మహిళ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్‌కి సైబర్ నేరగాళ్ల బెదిరింపులపై ఫిర్యాదు చేసింది. తనను 'డిజిటల్ అరెస్టు' చేయాల్సిందిగా సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసినట్టు ఉన్న ఒక పత్రాన్ని నేరగాళ్లు తనకు చూపించారని ఆమె పేర్కొంది. రూ. కోటి ఇస్తే ఈ అరెస్టు నుంచి బయటపడవచ్చని బెదిరించారని వివరించింది. సాక్షాత్తు సుప్రీం కోర్టే ఆదేశాలు జారీ చేసినట్టు నకిలీ పత్రాలు సృష్టించి నేరగాళు బెదిరిస్తుండడం సుప్రీంకోర్టు ధర్మాసనానికి మింగుడు పడడం లేదు. శుక్రవారం (17.10. 2025) దీనిపై ధర్మాసనం విచారణ నిర్వహించడం గమనార్హం. దీనివల్ల ప్రజలకు న్యాయవ్యవస్థపై విశ్వాసం దెబ్బతింటుందని ధర్మాసనం ఆందోళన వెలిబుచ్చింది. ఇవి సాధారణ మోసాలుగా భావించకూడదని, వీటిని బయటపెట్టేందుకు కేంద్ర, రాష్ట్ర పోలీసుల మధ్య సమన్వయం అవసరమని అభిప్రాయపడింది. ఈ ఏడాది జూన్‌లో డిజిటల్ పేమెంట్స్ అవార్డ్ కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ డిజిటల్ అరెస్టుల మోసాలను అరికట్టేందుకు సరైన పరిష్కారాలతో ముందుకు రావాలని ఫిన్‌టెక్, స్టార్టప్‌లకు పిలుపునిచ్చారు. తాజాగా హైదరాబాద్‌లో ఓ వృద్ధురాలిని మోసగించి రూ. 35 లక్షలు కాజేసిన సంఘటనపై శుక్రవారం (అక్టోబర్ 17) సైబర్ క్రైమ్ విభాగానికి ఫిర్యాదు అందడం గమనార్హం. లండన్ ఎయిర్ పోర్టులో మీ అబ్బాయికి ప్రమాదంలో తలకు పెద్ద గాయాలయ్యాయని, ఆస్పత్రిలో చికిత్స కోసం అర్జెంట్‌గా చేర్చాలని నమ్మించి ఆమె దగ్గరనుంచి డాక్టరు పేరుతో ఓ వ్యక్తి రూ. 35.23 లక్షలు కాజేశాడు. ఆమె నేరుగా తన కుమారుడితోనే మాట్లాడడంతో అసలు మోసం బయటపడింది. హైదరాబాద్‌లోనే గత ఏడాది నవంబర్‌లో 48 ఏళ్ల మహిళను లక్ష్యంగా చేసుకుని డిజిటల్ అరెస్ట్ పేరుతో భయపెట్టి మోసాలకు పాల్పడిన ముఠాలోని కీలక వ్యక్తిని ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో అరెస్టు చేశారు. పోలీస్ అధికారులుగా నటించి మనీలాండరింగ్‌తో సంబంధాలు ఉన్నాయని, ఆమె ఫిక్స్‌డ్ డిపాజిట్లు, బంగారు రుణాలు, తదితర వ్యక్తిగత రుణాల నుండి పెద్ద మొత్తంలో డబ్బు పంపాలని ఈ ముఠా ఒత్తిడి తెచ్చింది. ఆధార్, ఇతర వ్యక్తిగత వివరాలు సేకరించి డిజిటల్




అరెస్టుకు పాల్పడ్డారు. చివరకు బాధితురాలి ఫిర్యాదుతో మొత్తం ఐదుగురు నిందితులను సైబర్‌క్రైమ్ యూనిట్ అరెస్టు చేయగలిగింది.ఈ ఏడాది సెప్టెంబరులో హైదరాబాద్ మధురానగర్‌కు చెందిన 76 ఏళ్ల మహిళను బెంగళూరు పోలీసుల వేషంలో నేరగాళ్లు మానవ అక్రమ రవాణా కేసు నమోదైందని బెదిరించారు. సుప్రీం కోర్టు జారీ చేసినట్టు నకిలీ పత్రాలను చూపించి డిజిటల్ అరెస్టు చట్రంలో బంధించారు. దీంతో బాధితురాలు సెప్టెంబర్ 6న తన బ్యాంకు ఖాతాలో ఉన్న రూ. 6.6 లక్షలను సైబర్ నేరగాళ్ల ఖాతాలోకి జమ చేసింది. అంతటితో సైబర్ నేరగాళ్లు ఆగలేదు. డిజిటల్ అరెస్టు పేరుతో వేధించేసరికి ఆమె గుండెపోటుతో మృతి చెందింది. ఆ తరువాత ఈ మోసం కుటుంబీకులకు తెలిసింది. ఈ ఏడాది మార్చిలో ముంబైకి చెందిన 86 ఏళ్ల మహిళ సైబర్ నేరగాళ్ల మోసం వల్లనే ఏకంగా రూ. 20 కోట్లు పోగొట్టుకుంది. ఇంతవరకు దేశంలో ఎక్కడా లేని విధంగా అతిపెద్ద డిజిటల్ అరెస్ట్ స్కామ్ ఢిల్లీలో జరిగింది. సౌత్ ఢిల్లీకి చెందిన రిటైర్డ్ బ్యాంకర్ నరేష్ మల్హోత్రా అనే 75 ఏళ్ల వృద్ధుడు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడ్డాడు. తన ల్యాండ్‌లైన్ నెంబర్ హ్యాక్ అయిందని, ఆధార్ నెంబర్ ఉపయోగించి బ్యాంకు ఖాతాలు ఓపెన్ చేశారని బెదిరించారు. ఈ ఖాతాల ద్వారా పుల్వామా కేసులో ఉగ్రవాదులకు రూ. 1300 కోట్ల నిధులు సమకూర్చారని, అందుకని ఎన్‌ఐఏ అరెస్టు తప్పదని బెదిరించారు. ఇడి, సిబిఐ, సుప్రీం కోర్టు పేరులు చెప్పి ఆ వృద్ధుడిని నెలరోజుల పాటు డిజిటల్ అరెస్టు చేసి, రూ. 23 కోట్లు కాజేశారు. దీనిపై పోలీసులు రంగం లోకి దిగి ఈ డబ్బు విదేశాలకు వెళ్లినట్టు గుర్తించారు. ఇందులో రూ. 12.11 కోట్లను సీజ్ చేయగలిగారు. డిజిటల్ అరెస్ట్ సైబర్ మోసం కేసులో దేశంలోనే మొట్టమొదటిసారిగా పశ్చిమబెంగాల్‌లో 9 మందికి యావజ్జీవ శిక్షలు విధిస్తూ ఈ ఏడాది జులైలో తీర్పు వెలువడడం సంచలనాత్మకం. పార్థకుమార్ ముఖర్జీ అనే రిటైర్డు సైంటిస్టును ఆర్థిక నేరాల పేరుతో సైబర్ నేరగాళ్లు బెదిరించి, డిజిటల్ అరెస్టు చూపించి ఏకంగా రూ. కోటి గుంజారు. దీనిపై 2024 అక్టోబర్‌లో ఫిర్యాదు అందగా, కేవలం నాలుగున్నర నెలల్లోనే పోలీసులు నిందితులు 13 మందిని పట్టుకోగలగడం విశేషం. వీరిలో తొమ్మిది మందిపై ఫోర్జరీ, కుట్ర తదితర కేసులు నమోదయ్యాయి. వీరికి యావజ్జీవ శిక్షవిధిస్తూ నడియా జిల్లా కల్యాణి కోర్టు తీర్పు చెప్పడం మైలురాయిగా నిలిచిపోయింది.

# ఇంచార్జ్ వార్..!

సూర్యాపేట:అధికార కాంగ్రెస్‌కు ఆ నియోజకవర్గం ఓ పెద్ద ప్రశ్న. ఉమ్మడి జిల్లాలో ఏకపక్షంగా 11 సీట్లు గెలుచుకున్న అధికార కాంగ్రెస్..ఆ ఒక్క నియోజక వర్గాన్ని మాత్రం దక్కించుకోలేకపోయింది. ఆ నియోజకవర్గంలో మొన్నటి దాకా హస్తం పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్న నేత దివంగతులయ్యారు. దీంతో నియోజకవర్గ ఇంచార్జ్ రేసు తెరమీదకు వచ్చింది. ఆ సెగ్మెంట్ హస్తం పార్టీలో వర్గపోరు కొత్త టర్న్ తీసుకుంటుందా? ఆ ముగ్గురిలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ బాధ్యతలు ఎవరికి?సూర్యాపేట కాంగ్రెస్‌లో ఇంచార్జ రేసు కొత్త టర్న్ తీసుకుంటోంది. సూర్యాపేట, తుంగతుర్తిలో కాంగ్రెస్ పార్టీకి అన్నీ తానై వ్యవహరించిన..రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఈ మధ్యే దివంగతులయ్యారు. దీంతో సూర్యాపేట కాంగ్రెస్ ఇ ంచార్జ రేసు స్టార్ట్ అయింది. దామోదర్ రెడ్డి రాజకీయ వారసుడిగా ఏఐసీసీ సభ్యుడుగా ఉన్న సర్వోత్తమ్ రెడ్డికి నియోజకవర్గ ఇంచార్జ ఇవ్వాలని ఆయన అభిమానులు కోరుతున్నారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి సన్నిహితుడు పటేల్ రమేష్ రెడ్డి ఎప్పటినుంచో సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ్ పోస్ట్ కోసం కాచుకొని కూర్చున్నారు. 2018, 2023లో రెండుసార్లు సూర్యాపేట కాంగ్రెస్ టికెట్ కోసం ప్రయత్నించిన ఆయనకు నిరాశే మిగిలింది. ఆ రెండు ఎన్నికల్లో దామోదర్ రెడ్డికే టికెట్ ఇచ్చారు. అయితే పార్టీ అధికారంలోకి రావడంతో రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్‌గా పటేల్ రమేష్ రెడ్డికి నామినేటెడ్ పదవి కట్టబెట్టారు సీఎం రేవంత్.

పటేల్ రమేష్ రెడ్డికి.. ఆ ఇద్దరి నుంచి కాంపిటీషన్..

దామోదర్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ బయటకు రాలేని పరిస్థితుల్లో ఉన్నప్పటి నుంచే నియోజకవర్గ ఇంచార్జ పోస్ట్ కోసం ప్రయత్నాలు చేశారట రమేష్ రెడ్డి. పెద్దాయన అనారోగ్యంతో ఉన్నప్పుడు ఆయన పోస్ట్‌ను మరొకరికి ఇస్తే బాగోదని పార్టీ పెద్దలు నచ్చచెప్పారట. అయితే దామోదర్‌రెడ్డి మరణం తర్వాత ఇంచార్జ్ నియామకంపై మరోసారి చర్చ జరుగుతోంది. దామోదర్‌రెడ్డి కుమారుడు సర్వోత్తమ్‌రెడ్డితో పాటు దామోదర్‌రెడ్డి సన్నిహితుడు సూర్యాపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొప్పుల వేనారెడ్డి పేరు ఇంచార్జ రేసులో తెరపైకి వచ్చింది. దామోదర్‌రెడ్డి తదనంతరం అయినా తనకు నియోజకవర్గ ఇంచార్జ పదవి వస్తుందని ఆశపడ్డ పటేల్ రమేష్ రెడ్డికి..ఈ ఇద్దరి నుంచి కాంపిటీషన్ తప్పడం లేదు. వేం నరేందర్ రెడ్డి ద్వారా పటేల్ రమేష్ రెడ్డి సూర్యాపేట ఇంచార్జ్ పోస్ట్ కోసం రేవంత్ రెడ్డిపై ఒత్తిడి తెస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది.పటేల్ రమేష్‌రెడ్డి రెండుసార్లు పార్టీ నేతల విజ్ఞప్తితో పోటీ నుంచి విరమించుకున్నారు. ఆ సమయం లో అధిష్టానం ఆయనకు హామీ ఇచ్చిందని అంటున్నారు. దీంతో ఇప్పటికైనా పార్టీ తనను గుర్తిస్తుందన్న నమ్మకంతో ఉన్నారట రమేష్ రెడ్డి. నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఈసారి అవకాశం దక్కకపోతే ఇక తాను కాంగ్రెస్ పార్టీలో ఉండి లాభం లేదని సన్నిహితుల దగ్గర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారట రమేష్ రెడ్డి.

పటేల్ రమేష్ రెడ్డిని దూరం పెడుతున్న ఉత్తమ్..!

అయితే సూర్యాపేట కాంగ్రెస్ ఇంచార్జ పోస్ట్ దక్కాలంటే జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మద్దతు తప్పనిసరి అంటున్నారు. పటేల్ రమేష్‌రెడ్డికి మంత్రి ఉత్తమ్‌తో గ్యాప్ ఉందట. కార్పొరేషన్ ఛైర్మన్ పదవి దక్కిన తర్వాత మర్యాదపూర్వకంగా కలిసేందుకు వెళ్తే కూడా మంత్రి ఉత్తమ్ ఆసక్తి చూపలేదని టాక్. మొదటి నుంచి ఉత్తమ్ కుమార్ రెడ్డి పటేల్ రమేష్ రెడ్డిని దూరం పెడుతున్నారట. దీంతో పటేల్ రమేష్ రెడ్డి కంటే..దామోదర్ రెడ్డి తనయుడు సర్వోత్తమ్ రెడ్డి లేకపోతే దామోదర్‌రెడ్డి సన్నిహితుడు వేనారెడ్డి వైపే మంత్రి ఉత్తమ్ మొగ్గుచూపుతారని అంటున్నారు.ఇప్పటికే సర్వోత్తమ్ రెడ్డి పేరును ముందుకు తీసుకురావడం..గాంధీభవన్ దగ్గర ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం ఇంట్రెస్టింగ్‌గా మారింది. పటేల్ రమేష్‌రెడ్డి, సర్వోత్తమ్‌రెడ్డి, వేనారెడ్డి ఈ ముగ్గురిలో ఎవరికి సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ పోస్ట్ దక్కాలన్నా..జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కాదని ఇచ్చే అవకాశం ఉండదంటున్నారు.

# ధరల బాదుడు తప్పదా?

అమరావతి : దీపావళి వేళ రైతాంగంపై ఎరువుల బాంబు పేలనుందా? తాజా పరిణామాలు చూస్తే ఎరువుల ధరలు మళ్లీ పెరగడం ఖాయంగా కనిపిస్తోంది. కాంప్లెక్స్ ఎరువుల రేట్లు రకాన్ని బట్టి 50 కిలోల బస్తాపై రూ.50 నుంచి 100 అదనంగా కంపెనీలు పెంచుతున్నాయి. ఈ పెరిగిన ధరలు తక్షణం అమల్లోకి వస్తాయి. ప్రభుత్వ విధానాలతో అసలే సాగు ఖర్చులు తడిసి మోపడవుతూ, పండించిన ఏ పంటకూ గిట్టుబాటు ధర కాదు కదా కనీస మద్దతు ధర సైతం రాని దుస్థితిని చవి చూస్తున్న రైతాంగంపై ఎరువుల ధరల బాదుడు మరింత ఆర్థిక భారం మోపుతుంది. రబీ సాగును చేపట్టిన అన్నదాతలపై ఈ బాదుడు దెబ్బ పడనుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఎరువుల తయారీకి ఉపయోగించే ముడి పదార్థాల ధరల్లో నెలకొన్న హెచ్చు తగ్గులు, డాలర్‌తో మన రూపాయి మారకం విలువ అంతకంతకూ క్షీణిస్తున్నందున ఉత్పత్తి వ్యయం పెరిగిందని, అందువల్ల రేట్లు పెంచుతున్నామని దేశంలోని ప్రముఖ కంపెనీలు నిర్ణయానికొచ్చాయి. కేంద్ర ప్రభుత్వం నియంత్రణలో ఉన్న ఇఫ్కో, క్రిభ్‌కో తదితర సంస్థలు సైతం ఎరువుల ధరల పెంపునకు సై అన్నట్లు సమాచారం. పెంచిన ధరల వివరాలను తమ డీలర్లకు తెలియపర్చినట్లు తెలుస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా కంపెనీలు కొత్త ధరల ప్రతిపాదనలను ఇప్పటికే అందజేశాయి.

రాయితీ ఇవ్వనందునే..

యూరియా మినహా ఎన్,పి,కె (నైట్రోజన్, ఫాస్పరస్, పొటాషియం) ఎరువులకు పోషకాధారిత సబ్సిడీ (ఎన్‌బిఎస్) పథకాన్ని మోడీ ప్రభుత్వం అమలు చేస్తోంది. ప్రతి ఆర్నెల్లోమారు ఎన్,పి,కె ఎరువులకు సర్కారు ఇచ్చే రాయితీ వాటా ఎంతనో నిర్ణయిస్తుంది. ధరలు పెరిగినప్పుడు రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం రాయితీని పెంచిన పక్షంలో వారికి ధరలు పెరగవు. కానీ ప్రభుత్వం రాయితీని తగ్గించుకునే పనిలో పడింది. పైగా ఎరువుల వాడకాన్ని రైతులతో తగ్గింపజేసి రాయితీ నిధులను తగ్గించుకోవాలని చూస్తోంది. ప్రభుత్వం రాయితీని పెంచేందుకు ఇష్టపడకపోవడంతో కంపెనీలు తమ ఉత్పత్తి వ్యయానికి తగ్గట్టు ధరలు పెంచుకుంటూ పోతున్నాయి. అంతిమంగా రైతులపై అదనపు భారం పడుతోంది.

జిఎస్‌టి ఫలాలన్నారు!

విదేశాల నుంచి దిగుమతి చేసుకునే ఎరువుల తయారీ ముడి పదార్థాలపై ఇంతకుముందు వరకు జిఎస్‌టి 18 శాతం ఉండగా, తాజాగా రెండు శ్లాబులకు తగ్గించిన దరిమిలా జిఎస్‌టి ఐదు శాతానికి తగ్గింది. జిఎస్‌టిని అంతగా తగ్గించినప్పుడు ఆ మేరకు ఉత్పత్తి వ్యయం తగ్గి రైతులకు ధరలు తగ్గాలి. అందుకు విరుద్ధంగా ఎరువుల ధరలు పెరిగాయి. కంపెనీలు మాత్రం జిఎస్‌టి తగ్గినా అంతకంటే ఎక్కువ అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి పదార్థాల ధరలు హెచ్చుగా ఉన్నాయని వాదిస్తున్నాయి. ఏతావాతా జిఎస్‌టి ఫలాలు కంపెనీలకు తప్ప రైతులకు కాదని తేలిపోయింది.

రబీ సాగుదార్లపై 180 కోట్ల అదనపు భారం

ఆంధ్రప్రదేశ్ రైతాంగం ఏటా ఖరీఫ్, రబీ కలుపుకొని 15 లక్షల టన్నుల కాంప్లెక్స్ ఎరువులను వినియోగిస్తున్నారు. పెరిగిన ధరల వలన ఏడాదికి రూ.250-300 కోట్ల అదనపు భారం వారిపై పడుతుందని అంచనా. పెరిగిన రేట్లు తక్షణం అమల్లోకి వస్తున్నందున ప్రస్తుత రబీ సాగుదార్లపై రూ.180 కోట్ల వరకు అదనంగా భారం పడుతుంది.

# మరోసారి ఆయనకు త్యాగం తప్పదా?

సూర్యాపేట:అధికార కాంగ్రెస్‌కు ఆ నియోజకవర్గం ఓ పెద్ద ప్రశ్న. ఉమ్మడి జిల్లాలో ఏకపక్షంగా 11 సీట్లు గెలుచుకున్న అధికార కాంగ్రెస్..ఆ ఒక్క నియోజకవర్గాన్ని మాత్రం దక్కించుకోలేకపోయింది. ఆ నియోజకవర్గంలో మొన్నటి దాకా హస్తం పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్న నేత దివంగతులయ్యారు. దీంతో నియోజకవర్గ ఇంచార్జ్ రేసు తెరమీదకు వచ్చింది. ఆ సెగ్మెంట్ హస్తం పార్టీలో వర్గపోరు కొత్త టర్న్ తీసుకుంటుందా? ఆ ముగ్గురిలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ బాధ్యతలు ఎవరికి?సూర్యాపేట కాంగ్రెస్‌లో ఇంచార్జ్ రేసు కొత్త టర్న్ తీసుకుంటోంది. సూర్యాపేట, తుంగతుర్తిలో కాంగ్రెస్ పార్టీకి అన్నీ తానై వ్యవహరించిన..రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఈ మధ్యే దివంగతులయ్యారు. దీంతో సూర్యాపేట కాంగ్రెస్ ఇంచార్జ్ రేసు స్టార్ట్ అయింది. దామోదర్ రెడ్డి రాజకీయ వారసుడిగా ఏఐసీసీ సభ్యుడుగా ఉన్న సర్వోత్తమ్ రెడ్డికి నియోజకవర్గ ఇంచార్జ్ ఇవ్వాలని ఆయన అభిమానులు కోరుతున్నారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి సన్నిహితుడు పటేల్ రమేష్ రెడ్డి ఎప్పటినుంచో సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ్ పోస్ట్ కోసం కాచుకొని కుర్చున్నారు. 2018, 2023లో రెండుసార్లు సూర్యాపేట కాంగ్రెస్ టికెట్ కోసం ప్రయత్నించిన ఆయనకు నిరాశే మిగిలింది. ఆ రెండు ఎన్నికల్లో దామోదర్ రెడ్డికే టికెట్ ఇచ్చారు. అయితే పార్టీ అధికారంలోకి రావడంతో రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్‌గా పటేల్ రమేష్ రెడ్డికి నామినేటెడ్ పదవి కట్టబెట్టారు సీఎం రేవంత్.

పటేల్ రమేష్ రెడ్డికి.. ఆ ఇద్దరి నుంచి కాంపిటీషన్..

దామోదర్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ బయటకు రాలేని పరిస్థితుల్లో ఉన్నప్పటి నుంచే నియోజకవర్గ ఇంచార్జ్ పోస్ట్ కోసం ప్రయత్నాలు చేశారట రమేష్ రెడ్డి. పెద్దాయన అనారోగ్యంతో ఉన్నప్పుడు ఆయన పోస్టును మరొకరికి ఇస్తే బాగోదని పార్టీ పెద్దలు నచ్చచెప్పారు. అయితే దామోదర్‌రెడ్డి మరణం తర్వాత ఇంచార్జ్ నియామకంపై మరోసారి చర్చ జరుగుతోంది. దామోదర్‌రెడ్డి కుమారుడు సర్వోత్తమ్‌రెడ్డితో పాటు దామోదర్‌రెడ్డి సన్నిహితుడు సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి పేరు ఇంచార్జ్ రేసులో తెరపైకి వచ్చింది. దామోదర్‌రెడ్డి తదనంతరం అయినా తనకు నియోజకవర్గ ఇంచార్జ్ పదవి వస్తుందని ఆశపడ్డ పటేల్ రమేష్ రెడ్డికి..ఈ ఇద్దరి నుంచి కాంపిటీషన్ తప్పడం లేదు. వేం నరేందర్ రెడ్డి ద్వారా పటేల్ రమేష్ రెడ్డి సూర్యాపేట ఇంచార్జ్ పోస్ట్ కోసం రేవంత్ రెడ్డిపై ఒత్తిడి తెస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది.పటేల్ రమేష్‌రెడ్డి రెండుసార్లు పార్టీ నేతల విజ్ఞప్తితో పోటీ నుంచి విరమించుకున్నారు. ఆ సమయంలో అధిష్టానం ఆయనకు హామీ ఇచ్చిందని అంటున్నారు. దీంతో ఇప్పటికైనా పార్టీ తనను గుర్తిస్తుందన్న నమ్మకంతో ఉన్నారట రమేష్ రెడ్డి. నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఈసారి అవకాశం దక్కకపోతే ఇక తాను కాంగ్రెస్ పార్టీలో ఉండి లాభం లేదని సన్నిహితుల దగ్గర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారట రమేష్ రెడ్డి.

పటేల్ రమేష్ రెడ్డిని దూరం పెడుతున్న ఉత్తమ్..!

అయితే సూర్యాపేట కాంగ్రెస్ ఇంచార్జ్ పోస్ట్ దక్కాలంటే జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మద్దతు తప్పనిసరి అంటున్నారు. పటేల్ రమేష్‌రెడ్డికి మంత్రి ఉత్తమ్‌తో గ్యాప్ ఉందట. కార్పొరేషన్ చైర్మన్ పదవి దక్కిన తర్వాత మర్యాదపూర్వకంగా కలిసేందుకు వెళ్లే కూడా మంత్రి ఉత్తమ్ ఆసక్తి చూపలేదని టాక్. మొదటి నుంచి ఉత్తమ్ కుమార్ రెడ్డి పటేల్ రమేష్ రెడ్డిని దూరం పెడుతున్నారు. దీంతో పటేల్ రమేష్ రెడ్డి కంటే..దామోదర్ రెడ్డి తనయుడు సర్వోత్తమ్ రెడ్డి లేకపోతే దామోదర్‌రెడ్డి సన్నిహితుడు వేనారెడ్డి వైపే మంత్రి ఉత్తమ్ మొగ్గుచూపుతారని అంటున్నారు.ఇప్పటికే సర్వోత్తమ్ రెడ్డి పేరును ముందుకు తీసుకురావడం..గాంధీభవన్ దగ్గర ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం ఇంట్రెస్టింగ్‌గా మారింది. పటేల్ రమేష్‌రెడ్డి, సర్వోత్తమ్‌రెడ్డి, వేనారెడ్డి ఈ ముగ్గురిలో ఎవరికి సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ్ పోస్ట్ దక్కుతున్నా..జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కాదని ఇచ్చే అవకాశం ఉండదంటున్నారు. దామోదర్ రెడ్డితో ఉన్న సాన్నిహిత్యంతో ఉత్తమ్ సర్వోత్తమ్ రెడ్డికి లేదా వేనారెడ్డికి మద్దతిచ్చే అవకాశాలే ఎక్కువ అంటున్నారు. ఈ సారైనా పటేల్ రమేష్ రెడ్డికి న్యాయం చేస్తారా? లేక మరోసారి త్యాగం తప్పదా అనేది చూడాలి.

# డిప్యూటీ సీఎం డికెతో కిరణ్ మజుందార్ షా భేటీ

బెంగళూరు, భారత సిలికాన్ వ్యాలీగా అభివర్ణించే బెంగళూరులో రోడ్ల దుస్థితిపై పారిశ్రామికవేత్తల విమర్శలు, నేతల వ్యంగ్యాస్త్రాలతో ఇటీవల కర్ణాటకలో రాజకీయ దుమారం రేగిన సంగతి తెలిసిందే. ఈ వివాదం కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో బయోకాన్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షా మంగళవారం భేటీ అయ్యారు. ఉదయం డిప్యూటీ సీఎం నివాసానికి వచ్చిన కిరణ్ మజుందార్ షా.. తన మేనల్లుడి వివాహానికి డీకేను ఆహ్వానించారు. అంతకుముందు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నివాసానికి వెళ్లి ఆయనను కూడా పెళ్లికి ఆహ్వానించినట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. శివకుమార్‌తో భేటీ అనంతరం కిరణ్ మజుందార్ షా మీడియాతో మాట్లాడకుండానే అక్కడి నుంచి వెళ్లిపోయారు. కాసేపటికి ఈ సమావేశం గురించి డీకే తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. బెంగళూరు పురోగతి, సృజనాత్మక, రాష్ట్ర అభివృద్ధి మార్గాలపై ఆమెతో చర్చించి నట్లు డీకే వెల్లడించారు. గత కొంతకాలంగా బెంగళూరు రోడ్ల పరిస్థితిపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బయోకాన్ పార్క్‌కు వచ్చిన ఓ విదేశీ విజిటర్.. నగరంలోని రోడ్లు, చెత్తపై చేసిన వ్యాఖ్యలతో తాను ఇబ్బందిపడ్డానని కిరణ్ మజుందార్ షా ఓ పోస్టులో వెల్లడించారు. ఇది కాస్త వైరల్‌గా మారింది. దీనిపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ వ్యంగ్యంగా బదులిచ్చారు. ఆమె రోడ్లను అభివృద్ధి చేయాలనుకుంటే చేయొచ్చన్నారు. అందుకోసం నిధులు కూడా ఇస్తామన్నారు. వ్యక్తిగత అజెండాతోనే ఆమె ఈ విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. దీంతో ఆమెకు పలువురు పారిశ్రామికవేత్తలు మద్దతుగా నిలిచారు. సమస్యల పరిష్కారం వెతకడం మాని రాజకీయాలు చేస్తున్నారంటూ హర్ష్ గోయెంకా అసహనం వ్యక్తంచేశారు.

# తొలి మహిళా ప్రధానిగా సనే తకైచి

టోక్యో, జపాన్ తొలి మహిళా ప్రధానిగా అతివాద నేతగా పేరున్న సనే తకైచి ఎన్నికయ్యారు. జపాన్ పార్లమెంట్ మంగళవారం దేశంలోని తొలి మహిళా ప్రధానమంత్రిగా సనే తకైచిని ఎన్నుకుంది. పార్టీలో అంతర్గత విభేదాల నేపథ్యంలో జపాన్ ప్రధానిగా ఉన్న షిగెరు ఇషిబా ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలిగా సనె తకైచి ఎన్నికయ్యారు. ఇటీవల దేశంలో జరిగిన ఎన్నికల్లో పార్లమెంట్ ఎగువ సభలో అధికార పార్టీ మెజార్టీని సాధించలేకపోయింది. దీనికి ముందు దిగువ సభలో కూడా మెజార్టీ కోల్పోయింది. దీంతో ఇషిబాపై ఒత్తిడి పెరగ్గా.. ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఈక్రమంలోనే శనివారం పార్టీలో ఎన్నికలు జరగ్గా.. మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమితో పాటు మరో ముగ్గురు అభ్యర్థులను ఓడించి తకైచి విజయం సాధించారు. పార్లమెంట్‌లో జరిగిన ఓటింగ్‌లో లిబరల్ డెమోక్రటిక్ పార్టీ- జపాన్ ఇన్నోవేషన్ పార్టీ

# పాలమూరులో కోరలు చాస్తున్న గంజాయి



పాలమూరు:ఉమ్మడి పాలమూరు జిల్లాతోపాటు ముఖ్యంగా పాలమూరు పట్టణంలో గంజాయి కోరలు చాస్తూ బుసలు కొడుతోంది. రోజురోజుకు గంజాయి మత్తు యువతను చిత్తు చేస్తోంది. ఇప్పటి దాకా హైదరాబాద్ నగరాన్ని పట్టిపీడిస్తున్న గంజాయి, డ్రగ్స్ మహమ్మారి ఇప్పుడు పాలమూరుపై కన్నేసిందా? అంటే అవుననే సమాధానాలు వస్తున్నాయి. ఇందుకు ఉదాహరణలు గత నెల రోజుల నుంచి జరుగుతున్న పరిణామాలు పరిశీలిస్తే గంజాయి మత్తు ఎలా గమ్మత్తుగా యువతను పెడదారిలోకి నెడుతుందో ఊహించుకుంటేనే భయం వేస్తోంది. గంజాయిని అరికట్టాల్సిన పోలీస్, ఎక్సైజ్ శాఖలు సమన్వయం లేక పోవడం, ఉదాసీనంగా ఉండడంతో గంజాయి బ్యాచ్‌లు రోజురోజుకు రెచ్చిపోతున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గంజాయి,డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాలని సీరియస్ వార్నింగ్‌లు ఇస్తున్నా, ఇక్కడ ఆయన ఆదేశాలు అమలు కావడం లేదనిపిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా, రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ది ఉమ్మడి పాలమూరు జిల్లానే కావడం గమనార్హం. ఇద్దరు పెద్దలు ఉన్న జిల్లాలో గంజాయి మూడుపువ్వులు ఆరుకాయలుగా వ్యాపారం దర్జాగా సాగుతుందంటే పరిస్థితులు ఇక్కడ ఎంత అధ్వానంగా ఉన్నాయో ఊహించుకోవచ్చు. గంజాయి, డ్రగ్స్‌ను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన ఈగల్ టీంలు గట్టి నిఘా వేయడంలో విఫలం అవుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి.

జిల్లా కేంద్రంలో తిష్ట వేసిన ముఠాలు

ముఖ్యంగా జిల్లా కేంద్రంలో గంజాయి వ్యాపారం జోరుగా సాగుతోంది. పోలీసులు, నిఘా నేత్రాల కళ్లుగప్పి ఈ వ్యాపారం గుట్టుచప్పుడు కాకుండా జరుగుతోంది. సాయంత్రం ఆరు గంటల నుంచి తెల్లార్లు ఈ దందా కొనసాగుతోంది. జిల్లా కేంద్రంలో వన్‌టౌన్, బండ్లగేరి, మినీ ట్యాంక్ బండ్, మోటార్ లైన్, వీరన్నపేట, రైల్వేస్టేషన్ రోడ్, ప్రేమ్‌నగర్, మర్లు, రూరల్ ప్రాంతాల్లోనూ విక్రయాలు రహస్యంగా జరుగుతున్నాయి. ఆరు గ్రాముల గంజాయి ప్యాకెట్ ధర రూ. 400 నుంచి రూ. 500 దాక విక్రయిస్తున్నారు. వీటి విక్రయాలు వెనుక హైదరాబాద్ ముఠాల హస్తం కూడా ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. హైదరాబాద్‌కు చెందిన ముఠా ఇక్కడి కొన్ని ముఠాలతో చేతులు కలిపి ఈ వ్యాపారాన్ని సాగిస్తున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ నుంచి పెద్ద ఎత్తున గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు పలువురు భావిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోకి గద్వాల జిల్లా మీదుగా కర్నాటక, నారాయణపేట మీదుగా మహారాష్ట్ర నుంచి, ఇటు హైదరాబాద్ నుంచి, నల్లమల్ల నుంచి నాగర్‌కర్నూలు జిల్లాలకు సరఫరా అవుతోంది. ఉమ్మడి జిల్లాలోని ఐదు జిల్లాలు కూడా ఇప్పుడు గంజాయి మత్తులో జోలపాటగా మారింది.మాట్లాడితే దాడులే: గంజాయికి అలవాటు పడిన యువత మత్తులో అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారు. మత్తులో వారు ఏమి చేస్తున్నారో వారికే తెలియడం లేదు. ప్రధానంగా 20 నుంచి 30 ఏళ్ల మధ్యన ఉన్న యువతనే ఈ గంజాయికి బానిసలుగా మారుతున్నారు. ముఖ్యంగా పేద కాలనీల్లోని పేద యువతనే దీని మత్తుకు చిత్తు అవుతున్నారు. ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో గంజాయి బ్యాచ్ చేసి దాడి తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఇంజినీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న సాయిచరణ్ గత నెల 16వ తేది వన్‌టౌన్ నుంచి బండ్లగేరి మీదుగా రాత్రి వెళ్తున్న సమయంలో బండ్లగేరి దగ్గర ఉన్న 7 మంది అడ్డగించారు. అప్పటికే గంజాయి సేవించిన ఆ బ్యాచ్ లో ఉన్న కొందరు సాయిచరణ్‌ను డబ్బులు డిమాండ్ చేశారు. తన దగ్గర డబ్బులు లేవని చెప్పడంతో కడుపులో గుద్ది తీవ్ర గాయాలకు గురిచేశారు. ఆసుపత్రిలో చేరిన ఆ యువకుడికి కుడివైపున ఒక అవయవం పూర్తిగా దెబ్బతిందని వైద్యులు చెప్పారు. కొత్త బస్టాండ్ సమీపంలోని ఒక కాలనీలో కొందరు యువత రాత్రి సమయంలో ఇళ్లపై దాడులు చేసేందుకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది. మినీ ట్యాంక్ బండ్, పట్టణ సమీపంలో బైపాస్, రియల్ ఎస్టేట్ వెంచర్లలలో ఈ దందా జరగడమే కాకుండా గంజాయి సేవిస్తున్నట్లు తెలుస్తోంది. గంజాయికి అలువాటుపడిన యువత ఇంకా ఎలాంటి అఘాయిత్యాలకైనా పాల్పడే ప్రమాదాలు లేక పోలేదు.మచ్చుకు కొన్ని సంఘటనలు: ఇటీవల జడ్చర్ల నియోజకవర్గంలో బాలనగర్ మండల పరిధిలోని గుండేడు నుంచి గుడిత్యాల వెళ్లేదారిలో ఉన్న కిరాణ షాపులో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురుపై దాడులు చేసి లక్ష విలువ చేసే 1.2 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ విక్రయాలు జరుపుతున్న కిషన్, నేనావత్ కృష్ణ, అతని భార్య లాలిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మహబూబ్‌నగర్ పరిధిలోని మయూరి పార్క్ దగ్గర గంజాయి తరలిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అలాగే ఇటీవల నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 150 గ్రాముల గంజాయి, రూ. 5 వేల నగదు, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఊట్కూర్ మండల పరిధిలో అయ్యప్ప స్వామి ఆలయం సమీపంలో గంజాయి అమ్ముతున్న ఇద్దరిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 125 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అలాగే గద్వాల జిల్లాలో మహారాష్ట్ర నుంచి గద్వాలకు తరలిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు. వనపర్తి జిల్లాలో ఏకంగా 2 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జడ్చర్లలో 6 నెలల వ్యవధిలోనే నాలుగు కేసులు నమోదు అయ్యాయి. అలాగే ఉమ్మడి పాలమూరు జిల్లాలో గత ఏడాదిలో 22 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది ఇప్పటి వరకు 19 కేసులు నమోదు అయ్యాయి. ఇవి కేవలం గంజాయి పట్టుబడ్డవి మాత్రమే. అయితే పట్టుబడకుండా రహస్యంగా ఈ గంజాయి అమ్ముతున్న చీకటి దందా పెద్దగానే జరుగుతున్నట్లు సమాచారం.చట్టం ఏమి చెబుతోంది?: గంజాయి, డ్రగ్స్ విక్రయించినా, తాగినా చట్టం ప్రకారం శిక్షార్హులే. నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టన్సెస్ యాక్ట్ (ఎన్‌డిపిఎస్) 1985 ప్రకారం పది సంవత్సరాల నుంచి 20 సంవత్సరాల

# రెండేళ్ల కాంగ్రెస్ సర్కార్.. ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం..

హైదరాబాద్,గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డు ఉద్యోగులు బకాయిలు కోసం గొడవలు, ఆందోళనలు చేస్తున్నారు. ఎన్ని వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి? ప్రాధాన్య క్రమంలో ఎవరెవరికి ఇవ్వాలి? అనే దానిపై ఇప్పటి వరకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించలేదని సమాచారం. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేషీలో పైరవీలు చేసుకునే వారికే డబ్బులు చెల్లిస్తున్నారన్న ఆరోపణలు బలంగా.. బహిరంగంగానే వినిపిస్తున్నాయి. ఆర్థిక శాఖను ఇప్పటి వరకు గాడిలో పెట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనే విమర్శలు ఉన్నాయి. ఇదిలా ఉంటే భూ సమస్యల ఫైళ్లు లక్షల కొద్దీ పెండింగ్ లో ఉన్నాయి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెగ్యులర్‌గా సచివాలయానికి రారని, ఇంటి నుంచో లేదా పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచో శాఖలపై సమీక్షలు నిర్వహిస్తారనే వాదన ఉంది. సమీక్షలు లేనట్లయితే అయితే జిల్లా పర్యటనలు లేదంటే ఢిల్లీ వెళ్తారు. మంత్రి మండలి సమావేశాలు నిర్వహించినప్పుడు మాత్రమే ముఖ్యమంత్రి సచివాలయానికి వచ్చి వెళ్తారు. మంత్రులు ఏమాత్రం వీలున్నా తప్పకుండా సచివాలయానికి వచ్చి వెళ్తున్నారు. ఇక్కడ లేనట్లయితే తమ నియోజకవర్గాలు, జిల్లా కార్యక్రమాల్లో బిజీ బిజీగా ఉంటున్నారు. రాష్ట్ర సచివాలయానికి పెద్ద దిక్కు ముఖ్యమంత్రి. ఆయన నిత్యం సచివాలయానికి డుమ్మా కొడుతుంటే.. ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు బాధ్యతగా ఉంటారని భావించడం భ్రమేనని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటికీ చాలా మంది ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు మంత్రులను ఖాతర్ చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. ప్రజా సమస్యలపై వచ్చే ఎమ్మెల్యేలను ఏమాత్రం పట్టించుకోవడం లేదనే వాదన ఉంది. సందర్శకుల నుంచి దరఖాస్తులు, ఫిర్యాదులు స్వీకరించేందుకు అంగీకరించకుండా సమావేశాలంటూ వెళ్లిపోతున్నారని, తామే సుప్రీం అనే విధంగా కొందరు ఐఏఎస్‌లు వ్యవహరిస్తున్నారని సచివాలయ వర్గాలు చెబుతున్నాయి. వీరిది ఇలా ఉంటే కింది స్థాయి అధికారులు కూడా తోక జాడిస్తున్నారనే మాటలు వినిపిస్తున్నాయి. ప్రజా ప్రతినిధుల వినతులు, ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను పరిశీలించడంలో తీవ్ర జాప్యం ప్రదర్శిస్తున్నారని అంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే సచివాలయానికి రావడం లేదు.. మేమెందుకు పనిచేయాలి? అనే విధంగా పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. దీంతో సచివాలయంలో పని చేస్తున్న అధికార యంత్రాంగం ఇప్పటికీ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నామని అనుకుంటున్నారనే సెటైర్లు వినబడుతున్నాయి.

కేసీఆర్ ఆనవాయితీ.. కొనసాగిస్తున్న రేవంత్ రెడ్డి

ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రి హైదరాబాద్ నగరంలో ఉన్నట్లయితే కనీసం రెండు మూడు గంటలు అయినా సచివాలయంలో గడిపేవారు. సమీక్షలు నిర్వహించేవారు, సందర్శకులకు అప్పాయింట్ మెంట్లు ఇచ్చేవారు. దీంతో సచివాలయంలో పనిచేసే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండేవారు. ఎప్పుడు ప్రధాన కార్యదర్శి పిలుస్తారో, ముఖ్యమంత్రి ఏ ఫైలు అడుగుతారోనన్న భయం, అప్రమత్తత ఉండేది. ఇప్పుడా పరిస్థితి లేకుండా పోయిందని సీనియర్ అధికారులు చెబుతున్నారు. దానికి కారణం గత ముఖ్యమంత్రి కేసీఆర్ కాగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా అదే ఆనవాయితీ కొనసాగుతున్నదని ఆయన తన అనుభవంతో చెప్పారు. రేవంత్ రెడ్డి రెగ్యులర్‌గా సచివాలయానికి వచ్చి, సమీక్షలు నిర్వహిస్తూ, ప్రజా ప్రతినిధులు, సందర్శకులను కలుస్తూ ఉంటే ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు పనిచేస్తున్నారా లేదా అనేది క్లియర్‌గా తెలిసిపోతుంది. అసలు మంత్రులకు తమ శాఖలపై పట్టుందా? లేక పైపైన పనిచేస్తున్నారా అనేది కూడా స్పష్టమవుతుంది. కొందరు కార్యదర్శులు స్వంత నిర్ణయాలు తీసుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. సందర్శకుల సమయం మూడు నుంచి ఐదు గంటల వరకు మాత్రమే ఉండడంతో, ఆ సమయంలో మెజారిటీ కార్యదర్శులు సమీక్షలు లేదా ప్రధాన కార్యదర్శి సమీక్షలకు హాజరు



పేరుతో తప్పించుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఆ సమయంలో వచ్చే సందర్శకులు కార్యదర్శులను కలువలేక తిరిగి వెళ్లిపోతున్నారు. కొందరైతే తమకు ఇష్టమైన పనులను మాత్రమే సమీక్షిస్తూ, మిగతా వాటి జోలికి వెళ్లడం లేదనే విమర్శలూ ఉన్నాయి. రెండేళ్ల నుంచి అధికారుల నుంచి నివేదికలు తెప్పించుకోవడం లేదు. నెలవారీగా ఎన్ని ఫైళ్లు వచ్చాయి, ఎన్ని పరిష్కరించారు, ఎందుకు తిరస్కరించారనే దానిపై సమాచారం లేదని సీనియర్ అధికారులు చెబుతున్నారు.

పరిష్కారం నోచని సమస్యలెన్నో..

గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డు ఉద్యోగులు బకాయిలు కోసం గొడవలు, ఆందోళనలు చేస్తున్నారు. ఎన్ని వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి? ప్రాధాన్య క్రమంలో ఎవరెవరికి ఇవ్వాలి? అనే దానిపై ఇప్పటి వరకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించలేదని సమాచారం. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేషీలో పైరవీలు చేసుకునే వారికే డబ్బులు చెల్లిస్తున్నారన్న ఆరోపణలు బలంగా.. బహిరంగంగానే వినిపిస్తున్నాయి. ఆర్థిక శాఖను ఇప్పటి వరకు గాడిలో పెట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనే విమర్శలు ఉన్నాయి. ఇదిలా ఉంటే భూ సమస్యల ఫైళ్లు లక్షల కొద్దీ పెండింగ్ లో ఉన్నాయి. మండల కార్యాలయాలు, ఆర్డీఓ, జిల్లా కలెక్టర్, సీసీఎల్ఏ కార్యాలయాల్లో అవి మూలుగుతున్నాయి. భూ భారతి పోర్టల్‌లో దరఖాస్తులకు మోక్షం లభించడం లేదు. అవినీతి అధికారుల మూలంగా ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తున్నదని సీనియర్ ఐఏఎస్ అధికారి ఒకరు వాపోయారు. తహశీల్దార్ వారం రోజులు, ఆర్డీఓ మూడు రోజులు, అదనపు కలెక్టర్ 3 రోజులు, జిల్లా కలెక్టర్ వారం రోజుల్లో ఫైళ్లను పరిష్కరించాలని గడువు ఉన్నా అమలు కావడం లేదని ఆయన చెప్పారు. ఇటీవలి వరకు యూరియా కొరతపై రాష్ట్రంలో రైతులు రోడ్డెక్కారు. సుమారు రెండు నెలల పాటు రైతుల అరిగోస పడ్డారు. వందలాది మంది రైతులు క్యూలో నిల్చున్నారు. ఈ ఘటన తో కాంగ్రెస్ ప్రభుత్వం బద్నాం అయ్యింది. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, వ్యవసాయ శాఖ సంచాలకుల నిర్లక్ష్యంతోనే యూరియా కొరత అనే ఆరోపణలు వచ్చాయి. హైదరాబాద్ మహా నగరంలో ట్రాఫిక్ సమస్య రెట్టింపు అయ్యింది. ట్రాఫిక్ పోలీసులు వాహనాలను నియంత్రించే పని బదులు 'బాదుడు'కే ఎక్కువ సమయం ఇస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. చెట్టు వెనకాల, ఫుట్‌పాత్‌లపై నిలబడి.. వచ్చిపోయే వాహనాల ఫొటోలు తీయడానికే పరిమితం అవుతున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు. గుంతల రోడ్ల కారణంగా ప్రతిరోజు వందలాది మంది వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నా జీహెచ్ఎంసీ గుంతలను పూడ్చడం లేదు. రవాణా శాఖ లో ఆన్ లైన్ సేవలు అతీగతీ లేకుండా పోయాయి. ఆఫ్‌లైన్‌లోనే డబ్బులు గుంజి పనులు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏ శాఖలో ఏం జరుగుతున్నదనే విషయం ముఖ్యమంత్రికి గానీ మంత్రులకు కాని స్పష్టత లేదనేది అర్థమవుతోందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. సూక్ష్మ స్థాయిలో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తే ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శుల పనితీరు బట్టబయలు అవుతుందని ఒక అధికారి వ్యాఖ్యానించారు.

# అడ్డూ అదుపులేని బంగారం ధరలు

హైదరాబాద్,దేశీయ విపణిలో బంగారం, వెండి ధరలు మరోసారి భారీగా పెరిగాయి. క్రితం రోజుతో పోలిస్తే పసిడి ధర మంగలశారం దాదాపు రూ. 3వేలు పెరిగింది. హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి పుత్తడి ధర రూ. 1.34 లక్షలు దాటింది. అటు వెండి ధర కూడా కేజీపై దాదాపు రూ. 4వేలు పెరగడం గమనార్హం. హైదరాబాద్‌లో 10 గ్రాముల బంగారం ధర (24 క్యారెట్లు) రూ. 1,31,600 పలికింది. మంగళవారం ఆ మొత్తం రూ. 1,34,500కు చేరింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర రూ. 1,21,000గా ఉంది. మరోవైపు కిలో వెండి ధర సోమవారం రూ. 1,67,300 పలికింది. నేడు ఆ ధర రూ. 1,71,200కు పెరిగింది. గతవారం రూ. 1.85 లక్షల వరకు ఎగబాకిన వెండి ధర ఆ తర్వాత కాస్త తగ్గుతూ వచ్చింది. ఇప్పుడు మళ్లీ గిరాకీ పెరగడంతో బంగారం, వెండి ధరలు మరోసారి పరుగులు పెడుతున్నాయి. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 4,335 డాలర్లు పలుకుతోంది. ఔన్సు వెండి ధర 51 డాలర్ల పైనే ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో అనిశ్చితి, రష్యా ఉక్రెయిన్ యుద్ధం, అమెరికా టారిఫ్‌లు, డాలర్ విలువ తగ్గిపోతుండటం వంటి పరిణామాలతో పసిడిలో పెట్టుబడులకు మదుపర్లు మొగ్గుచూపుతున్నారు. ఈటీఎఫ్ (ఎక్ఛేంజీ ట్రేడెడ్ ఫండ్స్)లలో, కమొడిటీస్ ఎక్ఛేంజీలో గోల్డ్ ఫ్యూచర్స్‌పై పెట్టుబడులు పెడుతూనే ఉన్నారు. ఇక, పలు దేశాల కేంద్ర బ్యాంకులు భారీగా బంగారాన్ని కొనుగోలు చేస్తుండటం కూడా ధరల పెరుగుదలకు కారణమవుతోందని విశ్లేషకులు చెబుతున్నారు. మరోవైపు, రాబోయేది పెళ్లిళ్ల సీజన్. దీంతో బంగారం ధర మరింత పెరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి.

# వివాదం ఎక్కడ మొదలైంది?

బెంగళూర్ : స్టేట్స్ అండ్ ట్వీట్స్ వార్ నడుస్తూనే ఉంది. ఏపీ, కర్ణాటక మినిస్టర్స్ మధ్య ఇన్వెస్ట్‌మెంట్స్‌పై డైలాగ్ వార్ కొనసాగుతోంది. బెంగళూరులో రోడ్లు బాలేవు..సౌకర్యాలు కల్పించడం లేదని కంపెనీల సీఈవోలు పెట్టిన పోస్టులతో వివాదం మొదలై..లోకేశ్ రెస్పాండ్‌తో హాట్ టాపిక్ అయింది. ఇప్పుడు మరోసారి గూగుల్ డేటా సెంటర్‌పై కర్ణాటక ఐటీ మినిస్టర్ చేసిన ట్వీట్‌కు లోకేశ్ అదే స్థాయిలో రియాక్ట్ కావడం ఆసక్తికరంగా మారింది. ఈ ఇన్వెస్ట్‌మెంట్స్ ఫైట్‌లో మంత్రి లోకేశ్ సెంట్రిక్‌గా చర్చ నడుస్తోంది. అసలు కర్ణాటక, ఏపీ మధ్య ట్వీట్స్ వార్ ఎందుకు? వివాదం ఎక్కడ మొదలైంది?కర్ణాటక మంత్రులు ఏపీ ఐటీ మినిస్టర్ లోకేశ్ మధ్య ట్వీట్ వార్ ఇంట్రెస్టింగ్‌గా మారింది. బెంగళూరులో పరిశ్రమలను రన్ చేయలేకపోతున్నామని..అక్కడి నుంచి వెళ్లిపోతామంటూ పలువురు ఇండస్ట్రియలిస్టులు స్టేట్‌మెంట్లు ఇవ్వడం ఆ మధ్య చర్చకు దారితీసింది. ఇదే అదునుగా..ఏపీకి వచ్చేయండి..మీకు రెడ్ కార్పెట్ వెల్‌కమ్ అంటూ లోకేశ్ చేసిన ట్వీట్స్ ఆసక్తికరంగా మారాయి. బెంగళూరులో రోడ్లు, ఇతర సౌకర్యాలు, వసతులపై ఏరో స్పేస్ పార్క్, బ్లాక్ బక్ అనే పరిశ్రమ అసంతృప్తిపై గతంలోనే లోకేశ్ రియాక్ట్ అయ్యారు.ఏరో స్పేస్ పార్క్‌ను అనంతపురంకు.బ్లాక్ బక్ పరిశ్రమలను విశాఖపట్నానికి తరలించాలని కోరారు. దీంతో కర్ణాటక రాజకీయాల్లో కాక రేగింది. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనం వల్లే పరిశ్రమలు ఏపీకి తరలిపోతున్నాయని అక్కడి విపక్షాలు సిద్దరామయ్య సర్కార్‌పై అటాక్ స్టార్ట్ చేయడంతో..15 రోజుల క్రితం పెద్ద రచ్చే అయింది. అప్పటినుంచే ఏపీ, కర్ణాటక మంత్రుల మధ్య ట్వీట్ వార్ మొదలై..ఈ మధ్య కాస్త చల్లబడింది.

ఏపీ అప్పులు రూ. 10 లక్షల కోట్లకు పెరిగాయని ట్వీట్..

ఇప్పుడు గూగుల్ డేటా సెంటర్‌పై కర్ణాటక ఐటీ మినిస్టర్ ప్రియాంక్ ఖర్గే చేసిన కామెంట్స్ చర్చకు దారి తీస్తున్నాయి. ఏపీ ప్రభుత్వం అడ్డగోలుగా రాయితీలు ఇచ్చి గూగుల్ డేటా సెంటర్‌ను ఏపీకి తెచ్చుకుందన్నారాయన. అన్ని రాయితీలు ఇస్తే ఏ రాష్ట్రం అయినా పెట్టుబడులు తెచ్చుకోవచ్చన్నారు. అంతేకాదు ఏపీ అప్పులు ఇప్పుడు దాదాపు రూ. 10 లక్షల కోట్లకు పెరిగాయని, కేవలం ఒక సంవత్సరంలోనే రూ. లక్షా 61 వేల కోట్లకుపైగా అప్పులు తీసుకున్నారని కూడా ప్రియాంక్ ఖర్గే ట్వీట్ చేశారు.ఆంధ్రా ఫుడ్ స్పైసీగా ఉంటుందని..ప్రతి ఒక్కరూ తమ ఆహారంలో కాస్తంత ఘాటు ఉన్నా.. దాన్ని ఆస్వాదిస్తారు. కానీ పోషకాహార నిపుణులు ఆహారంలో సమతుల్యత ఉండాలని సిఫార్సు చేస్తున్నారు. అలాగే ఆర్థికవేత్తలు కూడా బ్యాలెన్స్‌డ్ బడ్జెట్‌ను మెయింటేన్ చేయాలని చెబుతున్నారంటూ ప్రియాంక్ ఖర్గే తన ట్వీట్‌లో చెప్పుకొచ్చారు. ఏపీ ఐటీ మంత్రి లోకేశ్..ప్రియాంక్ ఖర్గేకు కౌంటర్ ఇచ్చారు. ఏపీకి గూగుల్ డేటా సెంటర్ రావడంపై పొరుగు రాష్ట్రాల్లో అలజడి మొదలైందన్నారు. ఆంధ్రా ఆహారం కారంగా ఉంటుందని అంటున్నారని, తమ పెట్టుబడులు కూడా అలాగే అనిపిస్తున్నాయని చురకలు అంటించారు. పొరుగువారికి ఇప్పటికే ఆంధ్రా కారం ఘాటు సెగ తగులుతుందని లోకేశ్ ఇచ్చి పడేశారు.ఈ ట్వీట్ వార్ లో ఏపీ ఐటీ మినిస్టర్ చుట్టూ చర్చ జరుగుతోంది. ఏపీకి ఇన్వెస్ట్‌మెంట్స్ తేవడంలో లోకేశ్ కీరోల్ ప్లే చేస్తున్నట్లుగా ఆయనకు హైప్ క్రియేట్ అవుతోంది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇద్దరిలో ఎవరూ కూడా కర్ణాటక మంత్రుల ట్వీట్స్‌పై రియాక్ట్ కావడం లేదు. ప్రియాంక్ ఖర్గే అయినా..డీకే శివకుమార్ వ్యాఖ్యలు చేసినా..లోకేశే వారికి కౌంటర్ ఇస్తున్నారు. ఈ క్రమంలో ఏపీ ఐటీ మినిస్టర్‌గా లోకేశ్ పెట్టుబడులు తెస్తుంటే..కర్ణాటక మంత్రులు అడ్డుకుంటున్నారని..జనాల్లో చర్చ జరుగుతోంది.

# జూబ్లీ హిల్స్ హీట్

హైదరాబాద్,జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో ఫలితం ఏ విధంగా ఉండబోతోంది అన్నది ఇపుడు పెద్ద ఎత్తున చర్చగా ఉంది. అంతే కాదు ఉత్కంఠగా కూడా ఉంది. ఎందుకంటే అధికార కాంగ్రెస్ రెండేళ్ళ పాలనను పూర్తి చేసుకోబోతోంది. అదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఎన్ని అమలు అయ్యాయి, అభివృద్ధి ఏమిటి ప్రభుత్వం సాగుతున్న తీరు రేవంత్ రెడ్డి సీఎం గా ఏ విధంగా పనితీరుని కనబరుస్తున్నారు ఇవన్నీ కూడా ఉప ఎన్నిక మూలంగా చర్చకు వస్తాయి, పైగా అర్బన్ ఓటర్లు అన్నీ పరిగణలోకి తీసుకుంటారు.

కాంగ్రెస్ కే మొగ్గు :

అయితే ఇటీవల వెలువడుతున్న ఆర్ ఆర్ పొలిటికల్ సర్వేస్ అనే సంస్థ సర్వే కాంగ్రెస్ కే మొగ్గు అని చెబుతోంది. కాంగ్రెస్ ఒక విధంగా ఉప ఎన్నికల్లో కొంత ఇబ్బంది పడుతుందని ఆశించిన వారికి ఈ సర్వే ఫలితం షాకింగ్ అని చెప్పాల్సి ఉంది. ఎందుకంటే కాంగ్రెస్ కి అర్బన్ లో 2023లో పెద్దగా సీట్లు దక్కలేదు, పైగా జూబ్లీ హిల్స్ లో ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి గెలిచారు. మూడు సార్లు గెలిచిన మాగంటి గోపీనాథ్ మరణించడంతో సహజంగానే సానుభూతిసామాజికవర్గం పరంగా బలమైన నాయకుడు, ప్రజలతో నేరుగా సంబంధాలు ఉన్నాయి, అనేక రకాలుగా ప్రజా సేవ చేస్తూ వచ్చారు. అంతే కాదు గతంలో రెండు సార్లు పోటీ చేసి ఓటమి పాలు అయ్యారు ఇపుడు కరెక్ట్ గా అదే ఆయనకు సింపతీని తెచ్చిపెడుతోంది అని అంటున్నారు. మాగంటి గోపీనాథ్ మరణం తరువాత నవీన్ యాదవ్ వైపు జూబ్లీ హిల్స్ జనాల మొగ్గు కనిపిస్తోంది అని అంటున్నారు. ఈసారి అయినా ఆయనకు ఎమ్మెల్యేగా చాన్స్ ఇస్తే ఎలా పనిచేస్తారో చూద్దామనుకుంటున్నారు. పైగా అధికారంలో కాంగ్రెస్ ఉంది. ఆ విధంగా చూసినా అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఆయన మరింతగా ప్రజలకు సేవ చేస్తారు అన్న నమ్మకం కూడా కనిపిస్తోందిట.

# దానం నాగేందర్ ఏ పార్టీ ఎమ్మెల్యే?



హైదరాబాద్,ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఏ పార్టీ ఎమ్మెల్యే? ఇదేం ప్రశ్న? ఆయన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కదా అంటారు కొందరు. ఎందుకంటే ఆయన బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరాడు కదా. గులాబీ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించిన పదిమంది ఎమ్మెల్యేలలో దానం నాగేందర్ ఒకడు. పార్టీ ఫిరాయించిన పదిమంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ హైకోర్టులో, ఆ తరువాత సుప్రీం కోర్టులో పిటిషన్లు వేసింది. ఈ నెలాఖరులోగా వారిపై నిర్ణయం తీసుకోవాలని సుప్రీం కోర్టు స్పీకర్ను ఆదేశించింది. ప్రస్తుతం స్పీకర్ వారిని విచారించే పనిలో ఉన్నారు. ఫిరాయింపుదారుల్లో ఎక్కువమంది తాము ఇంకా బీఆర్ఎస్ లోనే ఉన్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే సీఎం రేవంత్ రెడ్డిని కలిశామని, కాంగ్రెస్ పార్టీలో తాము చేరలేదని చెప్పిన సంగతి తెలిసిందే. సీఎంను కలుద్దామని వెళితే కండువాలు కప్పారని, కాని అవి కాంగ్రెస్ కండువాలు కావన్నారు. ఫిరాయింపుదారుల్లో దానం నాగేందర్, కడియం శ్రీహరి మాత్రం ఎలాంటి వివరణ ఇవ్వలేదు. తన మీద అనర్హత వేటు వేసినా ఉప ఎన్నికలో గెలుస్తానని అన్నాడు. కడియం, దానం కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో కనబడతున్నారుగాని మిగిలినవారు దూరంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో దానం నాగేందర్ తమ ఎమ్మెల్యే అని కాంగ్రెస్ చెబుతుంటే, తమ ఎమ్మెల్యే అని బీఆర్ఎస్ చెబుతోంది. దానం నాగేందర్ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచి పార్టీ ఫిరాయించి కాంగ్రెస్ పార్టీలో చేరాడు. ఆ తర్వాత పార్లమెంట్ ఎన్నికల్లోనూ సికింద్రాబాద్ నుంచి హస్తం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యాడు. అయితే పార్టీ ఫిరాయింపులపై సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు స్పీకర్ ఇప్పటికే దానం నాగేందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హతపై విచారణ చేపట్టారు. బీఆర్ఎస్ ఈ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేస్తోంది. ఈ నేపథ్యంలో దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీ తరఫున అధికారికంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారానికి స్టార్ క్యాంపెయినర్ అంటే ప్రధాన ప్రచారకుడు అయ్యాడు. ఆయన పేరును స్టార్ క్యాంపెయినర్ల లిస్టులో చేర్చడంతో 'ఫిరాయింపుల వివాదం' మరోసారి తెరపైకి వచ్చింది. ఈ నిర్ణయం ద్వారా దానం నాగేందర్ అనర్హత వేటుకు గురైతే ఖైరతాబాద్ నియోజకవర్గం ఉప ఎన్నికకు కూడా సిద్ధంగా ఉన్నామని కాంగ్రెస్ హింట్ ఇచ్చిందని అనుకోవాలి. ఈ ఉప ఎన్నిక ప్రచారంలో దానం నాగేందర్ పాత్ర, ఫిరాయింపుల అంశాన్ని మరింత వేడెక్కించే అవకాశం ఉంది. స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా మంత్రులు ఉన్నారు. సీనియర్ నేతలైన జానా రెడ్డి, రేణుకా చౌదరి, సంపత్ కుమార్, రాములు నాయక్, అంజన్ కుమార్ యాదవ్, సి.ఎన్. రెడ్డి, వీ. హన్మంతరావు, అజారుద్దీన్, విజయశాంతి, బాబా ఫసీయుద్దీన్ వంటి ప్రముఖులకు కూడా ప్రచార బాధ్యతలు అప్పగించారు. అయితే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు ఇప్పటివరకు దానం నాగేందర్ ఎలాంటి వివరణ ఇవ్వలేదు. ఎందుకు వివరణ ఇవ్వలేదంటే ఎమ్మెల్యే పదవికి దానం నాగేందర్ చేత రాజీనామా చేయించి మళ్లీ పోటీ చేయించాలనే ఆలోచనలో కాంగ్రెస్ ఉన్నట్లుగా తెలుస్తోంది. అనర్హత వేటు వేయడం కంటే ఆయనతో రాజీనామా చేయించడమే మంచిదని అనుకుంటోంది. ఆ ఉద్దేశంతోనే కావొచ్చు ఇప్పుడు ధైర్యంగా దానం నాగేందర్ 'మా మనిషి' అని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ప్రకటించింది. దానం నాగేందర్ ను జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో స్టార్ క్యాంపెయినర్ గా నియమిస్తూ ఎన్నికల అధికారికి అధికారిక నోట్ ను పంపించారు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్. ఢిల్లీలో ఉన్న ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ కు కూడా దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నాడని తెలుసు కానీ, హైదరాబాద్ లో ఉన్న స్పీకర్ కు మాత్రం ఇంకా అర్థం కాకపోవడం దారుణమని సోషల్ మీడియాలో బీఆర్ఎస్ కార్యకర్తలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇక దానం నాగేందర్‌పై కేటీఆర్ విమర్శలు చేశాడు. దానం నాగేందర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అయినప్పటికీ ఆయన పేరు కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో ఎలా వచ్చింది? ఆయన ఏ పార్టీలో గెలిచాడో, ఏ పార్టీలో చేరాడో ప్రజలందరికీ తెలుసు. ఎమ్మెల్యేల చేరికల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి నీతి లేదు. కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలకు తాము ఏ పార్టీలో చేరామో కూడా స్పష్టంగా చెప్పలేని పరిస్థితి ఉంది. అవినీతి, కరప్ట్ కాంగ్రెస్ పార్టీకి మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ నాయకులుగా ఉన్నారు. మా పార్టీ ఎమ్మెల్యేలు చేరలేదని చెప్తూనే, సిగ్గు లేకుండా మా పార్టీ ఎమ్మెల్యే పేరును స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో ఏఐసీసీ చేర్చిందని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశాడు.

# ఇండియన్స్‌కు అమెరికా మరో బిగ్ షాక్..



న్యూఢిల్లీ,యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీనే గ్రీన్ కార్డ్ లాటరీ అని కూడా అంటారు. అయితే ఇందులో పాల్గొనేందుకు భారతీయులు అనర్హులుగా ప్రకటించబడ్డారు. ఈ మినహాయింపు కనీసం 2028 వరకు కొనసాగే అవకాశం ఉందని తాజా అప్‌డేట్‌లు వెల్లడిస్తున్నాయి. అమెరికాలో శాశ్వత నివాసం కోసం కలలు కనే వేలాది మంది భారతీయులకు మరోసారి నిరాశ ఎదురైంది. యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీనే గ్రీన్ కార్డ్ లాటరీ అని కూడా అంటారు. అయితే ఇందులో పాల్గొనేందుకు భారతీయులు అనర్హులుగా ప్రకటించబడ్డారు. ఈ మినహాయింపు కనీసం 2028 వరకు కొనసాగే అవకాశం ఉందని తాజా అప్‌డేట్‌లు వెల్లడిస్తున్నాయి.

కారణమిదే..

వలస జనాభాలో వైవిధ్యాన్ని ప్రోత్సహించడానికి అమెరికా ప్రభుత్వం ప్రతి సంవత్సరం డైవర్సిటీ వీసా లాటరీని నిర్వహిస్తుంది. ఈ ప్రోగ్రామ్ నిబంధనల ప్రకారం, గత ఐదేళ్లలో 50,000 మంది కంటే తక్కువ వలసదారులను అమెరికాకు పంపిన దేశాల పౌరులు మాత్రమే ఈ లాటరీకి అర్హులు. గత ఐదేళ్లలో భారతదేశం నుంచి అమెరికాకు వలస వెళ్తున్న వారి సంఖ్య ఈ పరిమితిని మించిపోయింది. అమెరికా ప్రభుత్వ గణాంకాల ప్రకారం.. 2021లో 93,450 మంది భారతీయులు వలస వెళ్లారు. 2022లో ఈ సంఖ్య 1,27,010 కి పెరిగింది. ఇది దక్షిణ అమెరికా, ఆఫ్రికా, ఐరోపా ఖండాల నుంచి వచ్చిన మొత్తం వలసదారుల కంటే ఎక్కువ కావడం గమనార్హం. 2023లో కూడా 78,070 మంది ఇండియన్స్ అమెరికాకు వలస వెళ్లారు. భారత్ నుంచి అమెరికాకు వలసల సంఖ్య ఎక్కువగా ఉండటంతో, అది లాటరీకి కావాల్సిన అర్హత పరిమితిని దాటిపోయింది. అందుకే భారతీయులు ఈ ఏడాది (DV-2026 సైకిల్‌తో సహా) లాటరీకి ఆటోమేటిక్‌గా అనర్హులయ్యారు. భారత్‌తో పాటు చైనా, పాకిస్థాన్, కెనడా, దక్షిణ కొరియా వంటి దేశాల పౌరులు కూడా ఈ జాబితాలో ఉన్నారు.

భారతీయులకు మిగిలిన మార్గాలు

లాటరీ మార్గం మూసుకుపోవడంతో, అమెరికాలో శాశ్వత నివాసం (గ్రీన్ కార్డ్) పొందాలనుకునే భారతీయులకు ఇతర మార్గాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. వాటిలో:

- H-1B వంటి వర్క్ వీసాల ద్వారా శాశ్వత నివాసానికి దరఖాస్తు చేసుకోవడం.
- కుటుంబ స్పాన్సర్‌షిప్ ద్వారా ప్రయత్నించడం.
- పెట్టుబడుల ఆధారిత వలస (EB-5) ద్వారా దరఖాస్తు చేసుకోవడం.

-అయితే, ఇటీవల అమెరికా ప్రభుత్వం వీసా నిబంధనలను కఠినతరం చేస్తుండటంతో, ఈ మార్గాలలో కూడా ప్రక్రియ మరింత సంక్లిష్టంగా మారింది. దీంతో వేలాది మంది భారతీయుల అమెరికా పౌరసత్వ కలల ఆశలు ఆవిరవుతున్నాయి.

# దుమ్ముదులిపిన దీపావళి.. రికార్డ్ స్థాయిలో రూ.5.40 లక్షల కోట్ల కొనుగోళ్లు



న్యూఢిల్లీ,ఈ ఏడాది దీపావళి పండుగ సీజన్ రిటైల్ వ్యాపారంలో రికార్డును నెలకొల్పింది. దేశవ్యాప్తంగా వస్తువుల విక్రయాలు, సేవల రంగం కలిపి మొత్తం రూ. 5.40 లక్షల కోట్లు దాటాయని, ఇది ఇండియన్ బిజినెస్ హిస్టరీలోనే అత్యధికమని ఆల్ ఇండియా ట్రేడర్స్ ఫెడరేషన్ ప్రకటించింది. ఈ ఏడాది భారతదేశంలో దీపావళి పండుగ సీజన్ రిటైల్ వ్యాపారంలో సరికొత్త రికార్డును నెలకొల్పింది. దేశవ్యాప్తంగా వస్తువుల విక్రయాలు, సేవల రంగం కలిపి మొత్తం రూ. 5.40 లక్షల కోట్లు దాటాయని, ఇది ఇండియన్ బిజినెస్ హిస్టరీలోనే అత్యధికమని ఆల్ ఇండియా ట్రేడర్స్ ఫెడరేషన్ ప్రకటించింది. వినియోగదారులలో పెరిగిన స్వదేశీ సెంటిమెంట్, కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిత్యావసరాలపై చేసిన జీఎస్టీ రేట్ల తగ్గింపులు. ఈ రెండు కారణాలతోనే రికార్డు స్థాయిలో బిజినెస్ జరిగిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇందులో రూ. 5.40 లక్షల కోట్ల విలువైన వస్తువుల విక్రయాలు, రూ. 65,000 కోట్ల విలువైన సేవల అమ్మకాలు ఉన్నాయి. గత ఏడాది రూ. 4.25 లక్షల కోట్లుగా ఉన్న పండుగ సీజన్ అమ్మకాలతో పోలిస్తే, ఈసారి 25 శాతం వృద్ధి నమోదైంది. వినియోగదారుల విశ్వాసం పెరగడం, GST రేట్లలో చేసిన తగ్గింపులు, స్వదేశీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలనే 'స్వదేశీ సెంటిమెంట్' బలంగా పనిచేయడం ఈ భారీ వృద్ధికి ముఖ్య కారణాలని CAIT వెల్లడించింది. వస్తువుల అమ్మకాలు: మొత్తం విక్రయాల్లో 85 శాతం వాటా సాంప్రదాయ రిటైల్ దుకాణాలదే కావడం విశేషం. కిరాణా, (12 శాతం), బంగారం, ఆభరణాలు (10 శాతం), ఎలక్ట్రానిక్స్ (8 శాతం), గృహోపకరణాలు (7 శాతం) వంటి విభాగాలు అద్భుతమైన వృద్ధిని సాధించాయి. సర్వీస్ సెక్టార్: లాజిస్టిక్స్, ప్యాకేజింగ్, హోటల్స్, ఈవెంట్ మేనేజ్‌మెంట్ మరియు డెలివరీ నెట్‌వర్క్‌లు అదనంగా రూ. 65,000 కోట్ల వ్యాపారాన్ని అందించాయి. ఈ పండుగ ఉత్సాహం కారణంగా రవాణా, రిటైల్ సహాయక సేవల్లో సుమారు 50 లక్షల తాత్కాలిక ఉద్యోగాలు కూడా లభించాయి. దేశీయ ఉత్పత్తులకు ఈసారి రికార్డు స్థాయిలో డిమాండ్ పెరిగింది. సర్వేలో పాల్గొన్న 87 శాతం మంది వినియోగదారులు భారతదేశంలో తయారైన వస్తువులనే కొనుగోలు చేయడానికి ప్రాధాన్యత ఇవ్వడంతో, దిగుమతి చేసుకున్న, ముఖ్యంగా చైనా వస్తువుల డిమాండ్ గణనీయంగా పడిపోయింది. దేశీయ తయారీ ఉత్పత్తుల అమ్మకాలు ఏకంగా 25 శాతం పెరిగాయి. 'వోకల్ ఫర్ లోకల్' (స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించడం) స్ఫూర్తి చిన్న పట్టణాలు, గ్రామాల్లో కూడా బలంగా నాటుకుందని ఇది నిరూపించింది.

# భారత్ దీపావళి దెబ్బకి పాకిస్థాన్‌లో పొగలు.. డేంజర్‌లో లాహోర్!

లాహోర్: పాకిస్థాన్లోని పంజాబ్ ప్రావిన్స్ రాజధాని లాహోర్ నగరాన్ని ప్రమాదం చుట్టుముట్టింది. దీనికి కారణం భారత్లో దీపావళి సంబరాలని పాక్ అధికారులు ఆరోపిస్తున్నారు. లాహోర్లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ అత్యంత ప్రమాదకర స్థాయికి పడిపోయింది. మంగళవారం ఉదయం నాటికి, లాహోర్ AQI 266కి చేరుకుంది. దీనితో ప్రపంచంలో అత్యధిక కాలుష్యం ఉన్న నగరాల జాబితాలో న్యూఢిల్లీ తర్వాత లాహోర్ రెండో స్థానంలో నిలిచింది. పంజాబ్ పర్యావరణ పరిరక్షణ విభాగం ప్రకారం.. ఢిల్లీ, ఇతర ఉత్తర నార్త్ ఇండియా సిటీల నుంచి కాలుష్య కారకాలను మోసుకెళ్లి పాకిస్తాన్ పంజాబ్లో పర్యావరణ పరిస్థితులను మరింత దిగజార్చారని పేర్కొంది. విషపూరిత గాలిని నివారించడానికి పాకిస్తాన్లోని పంజాబ్ ప్రభుత్వం లాహోర్లోని కీలక రహదారులపై యాంటీ-స్మోగ్ గన్లను మోహరించడం, నీరు చల్లడం వంటి అత్యవసర చర్యలను ప్రారంభించింది. ఈ కార్యకలాపాల కోసం కనీసం తొమ్మిది విభాగాలను రంగంలోకి దించారు. ప్రాంతీయ ప్రభుత్వం కూడా స్మోగ్ రెస్పాన్స్ స్క్వాడ్లను ఏర్పాటు చేసింది. గంటకు 4 నుండి 7 కి.మీ వేగంతో వీచే గాలిలో ఉన్న కణాలు సరిహద్దు దాటి లాహోర్, ఫైసలాబాద్, గుజ్రాన్వాలా, సాహివాల్, ముల్తాన్ వంటి పాకిస్తాన్ నగరాలను ప్రభావితం చేశాయి. సోమవారం సాయంత్రం నాటికి, లాహోర్ ప్రపంచంలోనే అత్యంత కలుషిత నగరంగా మూడవ స్థానంలో నిలిచింది. స్విస్ ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ గ్రూప్ అయిన IQAir కూడా లాహోర్లో PM2.5 సాంద్రతలను 187 గ్రా/మీ వద్ద



నివేదించింది, ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసిన సురక్షిత గాలి పరిమితి కంటే దాదాపు 37 రెట్లు ఎక్కువ. మరియం నవాజ్ మంత్రివర్గంలో మంత్రిగా ఉన్న మరియం ఔరంగజేబ్ ఈ పరిస్థితిని సరిహద్దు దాటిన పర్యావరణ సవాలుగా అభివర్ణించారు. అధికారులు వచ్చే కాలుష్య కారకాలను పర్యవేక్షిస్తూ స్థానిక ఉద్గారాలను తగ్గించడంలో పౌరులు తమ పాత్ర పోషించాలని ఆమె కోరారు. అమృత్సర్, లూధియానా, హర్యానా నుండి వచ్చే గాలి కాలుష్యాన్ని తీసుకువస్తున్నాయని ఆమె లో పోస్ట్ చేసింది. బహిరంగ ప్రదేశాల్లో నిర్మాణ సామగ్రిని కవర్ చేస్తామని, కీలక మార్గాల్లో ట్రాఫిక్ను పరిమితం చేస్తామని, పొగ విడుదల చేసే వాహనాలకు జరిమానా విధించడం లేదా సీజ్ చేయడం జరుగుతుందని ఆమె ప్రకటించారు.

# పిలుపు మంచిదే.. మాయలేకుంటే మరీ మంచిది!

అమరావతి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి ప్రభుత్వానికి సారథులైన తండ్రీకొడుకులు.. తాము శక్తికి మించి కష్టపడుతున్నట్టుగా ప్రజల ముందు ప్రొజెక్టు అవుతోంది. మంచిదే. ఎవరో ఒకరు పూనిక వహించకుండా రాష్ట్రానికి పెట్టుబడులు రావడం ఎలాగ? ఆ విషయంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు, ఐటీశాఖ మంత్రిగా నారా లోకేష్ చాలా చురుగ్గా ముమ్మరంగా పనిచేస్తూనే ఉన్నారు. అలాగే.. విశాఖపట్నంలో నవంబరు 14, 15 తేదీల్లో నిర్వహించదలచుకుంటున్న భాగస్వామ్య సదస్సు కోసం పెట్టుబడిదారుల్ని ఆహ్వానించడానికి వీరు విదేశాలకు కూడా వెళుతున్నారు. ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న నారా లోకేష్.. విశాఖ సదస్సుకు పెట్టుబడిదారులంతా రావాలని అంటున్నారు. అలాగే.. కేవలం పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా, పారిశ్రామికవేత్తలను పిలవడమే లక్ష్యంగా చంద్రబాబునాయుడు దుబాయి తదితర దేశాల పర్యటనకు వెళుతున్నారు. రాష్ట్రం భాగస్వామ్య సదస్సు నిర్వహిస్తున్నప్పుడు ఇలా ఇతర దేశాలనుంచి సంస్థలను పిలవడం మంచిదే కానీ.. పిలుపులు, వారు రావడమూ మాత్రమే ఘనతగా భావించకూడదు. అలా జరిగితే పప్పులో కాలేసినట్టే. నిజం చెప్పాలంటే.. ఇలాంటి భాగస్వామ్య సదస్సుకు ముఖ్యమంత్రి, మంత్రి స్థాయి నేతలు ఇతర దేశాలకు వెళ్లి సంస్థలను ఆహ్వానించడం అనే పరిణామమే కాస్త కామెడీ అనిపిస్తుంది. ఎందుకంటే.. ఏడాదిన్నర కిందట ఏర్పడిన కూటమి ప్రభుత్వం.. రాష్ట్రంలో పెట్టుబడుల కోసం ఒక కొత్త పాలసీనే రూపొందించింది. ఈ పాలసీ చాలా అద్భుతం అని వారు అంటున్నారు. ఈ కొత్త పాలసీ కింద భూసంతర్పణ కూడా చాలా ఉదారంగా జరుగుతూ వస్తోంది. అన్నీ 'ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ' విధానాలే అని అంటున్నారు. నిజంగా వీరి పాలసీలు, రాష్ట్రంలోని అనుకూలతలు అంత గొప్పగా ఉంటే.. ఇతర దేశాల్లోని ప్రముఖ సంస్థలను వాళ్ల చెంతకు వెళ్లి



పిలవాల్సిన అవసరమే లేదు. వాళ్లే ఎగబడి వస్తుండాలి! అలా జరగడం లేదు. చంద్రబాబు, లోకేష్ ముమ్మరంగా విదేశాలు తిరిగి పిలవడానికే ప్రాధాన్యం ఇస్తున్నారు. సానుకూల దృక్పథంతో చూసినప్పుడు.. పిలుపును తప్పుపట్టాల్సిన అవసరం లేదు. మనది గొప్ప పాలసీనే కావొచ్చు. కానీ.. వెళ్లి పిలవడం తప్పు కాదు. కానీ.. ఆ సంస్థలు భాగస్వామ్య సదస్సుకు రావడానికి ఒప్పుకున్నాయంటూ డబ్బా కొట్టుకుంటే మాత్రం చాలా పెద్ద తప్పు. మాయ కింద లెక్క. సదస్సుకు వచ్చిన సంస్థలు ఒప్పందాలు చేసుకున్నంత మాత్రాన చంకలు గుద్దుకుంటే తమ విజయంగా అభివర్ణించుకుంటే ప్రజల్ని మాయచేసి, మోసం చేస్తున్నట్టే. ఆయా ప్రాజెక్టులు గ్రౌండింగ్ అయితే తప్ప వస్తున్నట్టుగా నమ్మడానికి వీల్లేదు. ప్రభుత్వం తాము గొప్ప ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ పాలసీతో పెట్టుబడులు తెస్తున్నామనే సంగతి.. ప్రాజెక్టులు గ్రౌండింగ్ అయినప్పుడే ప్రచారం చేసుకోవాలి. కానీ.. పనికంటె ప్రచారానికి పెద్దపీట వేసే నాయకులు ఎక్కువైన చోట అలాంటి మాయలు తప్పవు కదా!

# జూబ్లీహిల్స్ తర్వాత గ్రేటర్‌లో మరో ఉపఎన్నిక ఖాయమా?




హైదరాబాద్,ఆయనో బీఆర్ఎస్ ఎమ్మెల్యే. ఆ తర్వాత కాంగ్రెస్ గూటికి చేరి హస్తం పార్టీ సింబల్ మీద ఎంపీగా కంటెస్ట్ చేశారు. దీంతో ఆ ఎమ్మెల్యేపై వేటు వేయాలని బీఆర్ఎస్ లీగల్ ఫైట్ చేస్తోంది. ఇప్పటికే ఆయనపై అనర్హత వేటు తప్పదని బీఆర్ఎస్ చెప్తూ వస్తుంటే..అధికార కాంగ్రెస్ పార్టీ ఇంకో స్టెప్ ముందుకేసింది. జూబ్లీహిల్స్ బైపోల్ స్టార్ క్యాంపెయినర్స్ జాబితాలో ఆయన పేరును అధికారికంగా ప్రకటించింది. ఈ జాబితాను నేరుగా ఎన్నికల సంఘానికే ఇచ్చేసింది. దీంతో ఇప్పుడు జూబ్లీహిల్స్ తర్వాత మరో బైపోల్ ఖాయమా అనే చర్చ మొదలైంది.? ఇంతకీ ఆ నియోజకవర్గం ఏంటి.? కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్‌గా మారిన ఆ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఎవరు..?తెలంగాణ పాలిటిక్స్ వెరీ వెరీ ఇంట్రెస్టింగ్‌గా మారుతున్నాయ్. ఎన్నికలకు ఇంకా మూడేళ్ల టైమ్ ఉండగానే..రేపే ఎలక్షన్ ఉందన్నట్లుగా..నెక్ టు నెక్ ఫైట్‌కు దిగుతున్నాయి అధికార, ప్రతిపక్షం. సరిగ్గా ఇదే టైమ్‌లో జూబ్లీహిల్స్ బైఎలక్షన్ వచ్చింది. ఈ ఉపఎన్నిక కంటే ముందే.. ఏడాదిన్నరగా..ఫిరాయింపు ఎమ్మెల్యేల ఎపిసోడ్ తెలంగాణ గట్టు మీద రాజకీయాన్ని రంజుగా మార్చింది. అయితే ఇప్పుడు జూబ్లీహిల్స్ కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్స్ లిస్ట్‌లో ఖైరతాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పేరును చేర్చడంతో కొత్త చర్చ తెరమీదకు వస్తుంది. ఇప్పటికే దానంను అనర్హత వేటు వెంటాడుతోంది. సుప్రీం డైరెక్షన్స్ ప్రకారం ఈ నెల 31లోపు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్‌లోకి వెళ్లి ఆ పార్టీ సింబల్ మీద ఎంపీగా కంటెస్ట్ చేశారని..దానంపై వేటు ఖాయమని జోరుగా చర్చ జరుగుతో ంది. ఇప్పుడు స్టార్ క్యాంపెయినర్స్ లిస్ట్‌లో 34వ పేరుగా దానం నేమ్‌ను ఎన్నికల అధికారికి పంపించింది కాంగ్రెస్. దీంతో బీఆర్ఎస్‌కు మరో అస్త్రం దొరికినట్లు అయింది.

అందుకే అక్కడ దానంను స్టార్ క్యాంపెయినర్‌గా ప్రకటించింది..!

అయితే దానం నాగేందర్ పేరును కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్‌గా ఖరారు చేయడం వెనుక హస్తం పార్టీ వ్యూహం ఉందని తెలుస్తోంది. జూబ్లీహిల్స్‌లో మున్నూరు కాపు సామాజికవర్గం ఓటర్లు అధికం. ఈ నియోజకవర్గంలో దానం నాగేందర్‌కు అనుచరగణం కూడా ఉంది. అందుకే అక్కడ దానంను స్టార్ క్యాంపెయినర్‌గా ప్రకటించిందట కాంగ్రెస్ అధిష్టానం. అయితే దానంపై వేటు పడటం ఖాయమని.. ఖైరతాబాద్‌కు ఉప ఎన్నిక తప్పదని కాంగ్రెస్ పార్టీ కూడా డిసైడ్ అయినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ నెల 31లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఈ లోపే దానం నాగేందర్‌తో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయించే ఆలోచనలో కాంగ్రెస్ పెద్దలు ఉన్నట్లుగా తెలుస్తోంది. అన్హరత వేటు పడేకంటే ముందే దానంతో రిజైన్ చేయించడమే మంచిదన్న చర్చ కాంగ్రెస్ వర్గాల్లో సాగుతోందట. దీంతో జూబ్లీహిల్స్ తర్వాత ఖైరతాబాద్‌కు ఉప ఎన్నిక రావడం ఖాయమన్న ప్రచారం ఊపందుకుంది. అయితే జూబ్లీహిల్స్ నోటిఫికేషన్ కంటే ముందే దానం రిజైన్ చేస్తారన్న ప్రచారం జరిగింది. ఆయన జూబ్లీహిల్స్ టికెట్ అడిగారని..ఖైరతాబాద్‌లో కూడా గెలిపిస్తానని హామీ ఇచ్చారని టాక్ నడిచింది. కానీ దానం ప్రపోజల్‌కు కాంగ్రెస్ పెద్దలు గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. మరోవైపు సుప్రీంకోర్టు డైరెక్షన్స్ ప్రకారం స్పీకర్ నిర్ణయం తీసుకునే టైమ్ దగ్గరలోనే ఉంది. ఈ సిచ్యువేషన్‌లో దానం నాగేందర్ రిజైన్ చేయడమో లేక అనర్హతకు గురవడమో ఏదో ఒకటి ఖాయమన్న చర్చ జరుగుతోంది. ఈ రెండింటిలో ఏది జరిగినా ఖైరతాబాద్‌కు ఉప ఎన్నిక రావడం మాత్రం పక్కా.

దానం నాగేందర్‌పై అనర్హత వేటు?

ముందు నుంచి దానం నాగేందర్‌పై అనర్హత వేటు పడుతుందని బలంగా నమ్ముతూ వస్తోంది బీఆర్ఎస్ పార్టీ. ఇప్పుడు కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్స్ లిస్ట్‌లో ఆయన పేరుండటంతో కారు పార్టీ దానంపై వేటు ఖాయమని మరింత స్ట్రాంగ్‌గా ఫిక్స్ అయిపోతుంది.

# ఆరోగ్య రంగంలో హుస్నాబాద్ అభివృద్ధి



సిద్దిపేట,హుస్నాబాద్‌ను ఆరోగ్యరంగంలో నెంబర్ వన్ కేంద్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో ఎనిమిది మంది వైద్యులు పనిచేస్తున్నారని, కొత్త భవనం పూర్తి కాగానే 38 మంది డాక్టర్లు విధులు నిర్వర్తించనున్నారని తెలిపారు. హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం సందర్శించారు. నూతనంగా నిర్మాణంలో ఉన్న 250 పడకల ఆసుపత్రి భవనాన్ని పరిశీలించిన మంత్రి, నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సుమారు 82 కోట్ల రూపాయల వ్యయంతో ఆధునాతన సదుపాయాలతో కూడిన 250 పడకల హాస్పటల్ నిర్మాణం జరుగుతోంది. హుస్నాబాద్‌లో నర్సింగ్ కాలేజీ స్థాపనకు కూడా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, 'మహాసముద్రం గండి పనులు టూరిజం అభివృద్ధి కోసం వేగంగా కొనసాగుతున్నాయి. గౌరవెల్లి కాలువల పనులకు భూసేకరణ జరుగుతోంది. రైతులు అందరూ సహకరించాలని కోరుతున్నాను అని తెలిపారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com